

**ఉగాండా మహిళలో ఎబోలా లక్షణాలు** 2 లో

APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com

**రిపోర్టర్లు కావలెను**

తెలంగాణ, ఏపీ వ్యాప్తంగా 'నీలగిరి వార్త' దినపత్రిక లో పనిచేయడానికి రిపోర్టర్లు కావలెను. వివరాలకు 96765 49223 నంబర్‌లో సంప్రదించగలరు.

-ఎడిటర్

ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ | గురువారం | 28 మే 2026 | సంపుటి : 17 | సంచిక : 257 | పేజీలు : 12 | వెల : 5/-



# కల్లాలు..అల్లకల్లోలం..

## రైతుల కష్టం కన్నీటిపాలు

- అకాల వర్షంతో చల్లబడ్డ వాతావరణం
- పలు జిల్లాల్లో ఉరుములు, ఈదురుగాలుల వర్షం
- కల్లాల్లో తడిసిన ధాన్యంతో రైతుల ఆందోళన
- తక్షణమే ధాన్యం కొనుగోళ్లు చేయాలని డిమాండ్

2 లో

## దయనీయ స్థితిలో తెలంగాణ రైతాంగం

- పంటల కొనుగోలు లేక దీనావస్థ..
- వారిని వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలి
- బిఆర్ఎస్ శ్రేణులు రైతులకు అండగా నిలవాలి..
- పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పిలుపు

**హైదరాబాద్, నీలగిరివార్త :**

రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న అకాల వర్షాలు, ఈదురు గాలుల కారణంగా అనేక వ్యవసాయ మార్కెట్ యార్డులు, కొనుగోలు కేంద్రాల్లో ఆరబోసిన వరి, మొక్కజొన్న తదితర పంటలు తీవ్రంగా దెబ్బతినడం అత్యంత బాధాకరమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ తారక రామారావు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ, రైతాంగానికి అండగా ఉండాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ ఆపత్కాలంలో రైతన్నలకు భరోసా ఇవ్వాలని పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. కరీంనగర్, మహబూబ్‌నగర్, నల్లగొండ జిల్లాలతో సహా రాష్ట్ర వ్యాప్తంగా రెండు రోజులుగా కురిసిన అకాల వర్షాలకు పలు మార్కెట్ యార్డుల్లో వడ్లు వర్షానికి కొట్టుకుపోతుంటే రైతన్నలు కన్నీరుమున్నీరు అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కరెంటు లేక సెల్‌ఫోన్‌ల వెలుతురులో రైతులు తమ ధాన్యాన్ని కాపాడుకోవడానికి పడుతున్న అవస్థలు ప్రభుత్వ నిర్లక్ష్యానికి అద్దం పడుతున్నాయని మండిపడ్డారు. ప్రభుత్వ అసమర్థత, ముందుచూపు లేకపోవడం వల్లే నేడు రైతన్నలు ఈ దుస్థితిని ఎదుర్కొంటున్నారని, ధాన్యం కొనుగోళ్లలో జరుగుతున్న తీవ్ర జాప్యం వల్లే రైతుల ఆరుగాలం కష్టం కళ్లముందే నీళ్లపాలవుతోందని ధ్వజమెత్తారు. ఈ కష్టకాలంలో రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఎంతైనా ఉందని స్పష్టం చేశారు. ఈ విపత్కర పరిస్థితుల్లో రైతాంగానికి అండగా నిలిచేందుకు బీఆర్ఎస్ శ్రేణులన్నీ క్షేత్రస్థాయిలోకి వెళ్లాలని కేటీఆర్ సూచించారు. పార్టీ ప్రజాప్రతినిధులు,

మిగతా 2వ పేజీలో..





## బాయ్‌బాయ్.. బాహాబాహీ!

**రణరంగంగా మారిన గాంధీభవన్**

**మంత్రుల సమక్షంలోనే నేతల గొడవ**

**హైదరాబాద్, నీలగిరివార్త :**

హైదరాబాద్ జిల్లా కాంగ్రెస్ సమావేశంలో ఘర్షణ చోటుచేసుకుంది. గాంధీభవన్‌లో మంత్రులు పొన్నం ప్రభాకర్, అజహరుద్దీన్, విహెచ్, ఎమ్మెల్సీలు బల్మూరి, అద్దంకి దయాకర్‌ల సమక్షంలోనే నేతలు ఫిరోజ్‌ఖాన్, ఉస్మాన్ అల్ హజీ బాహాబాహీకి దిగారు. ప్రొటోకాల్ విషయంలో వీరి మధ్య గొడవ జరిగింది. అజహరుద్దీన్ పక్కన కూర్చునే అంశంలో వివాదం చెలరేగింది. ఈ క్రమంలో ఉస్మాన్ అల్ హజీ నెట్టివేయడంతో ఫిరోజ్‌ఖాన్ కింద పడిపోయారు. ఇద్దరి మధ్య ఘర్షణను అడ్డుకునేందుకు సీనియర్ నేత వీహెచ్ యత్నించారు. ఆయన్ను కూడా నెట్టివేసేలా వ్యవహరించడంతో నేతలు అడ్డుకున్నారు. ఈ పరిణామంతో

మిగతా 2వ పేజీలో..

## సంస్కరణలకు,విజన్ పాలిటిక్స్‌కు
# తెలుగుదేశం నాంది

- టిడిపి పుట్టుక, ప్రయాణం ప్రస్థానం అన్నీ అద్భుతాలే
- పసుపు జెండా తెలుగువారి ఆత్మవిశ్వాసం
- దేశ రాజకీయాలకు దిక్సూచిగా నిలిచిన పార్టీ టిడిపి
- మహిళా రిజర్వేషన్లు సాధించి చరిత్ర తిరగరాస్తాం
- 45 ఏళ్లుగా ప్రజా సమస్యలపై తెదేపా పోరాటం
- ఈ మహానాడు మహిళలకు అంకితం ఇస్తున్నాం
- 23 నెలల్లో రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులు
- మహానాడు మోడల్ మారిందే తప్ప.. విధానం మారలే
- వైసిపి అణచివేతలను ఎదుర్కొని నిలబడ్డాం
- మహానాడు ప్రారంభోపన్యాసంలో టిడిపి అధినేత చంద్రబాబు



**అమరావతి, నీలగిరివార్త :**

విజన్ పాలిటిక్స్‌కు తెలుగుదేశం పార్టీ నాంది అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు వ్యాఖ్యానించారు. తెలుగుదేశం పుట్టుక, ప్రయాణం, ప్రస్థానం అన్నీ అద్భుతాలేనని... ప్రతి అడుగు సంచలనమేనని పేర్కొన్నారు. బుధవారం మంగళగిరిలోని టీడీపీ కార్యాలయంలో మహానాడు వేడుకల్లో చంద్రబాబు పాల్గొని ప్రసంగించారు. 1875 క్లస్టర్‌ల వేదికగా ఈసారి మహానాడు జరుగుతోందని చంద్రబాబు తెలిపారు. లక్షలాదిమంది కార్యకర్తలు తొలిరోజే అదరగొట్టారని ప్రశంసించారు. పశ్చిమాసియా యుద్ధ వాతావరణం మూలంగా మహానాడును వర్చువల్‌గా నిర్వహిస్తున్నామని వెల్లడించారు. 'సమాజమే దేవాలయం - ప్రజలే దేవుళ్లు' అని 44 ఏళ్ల క్రితం పుట్టిన పార్టీ తెలుగుదేశం అని వ్యాఖ్యానించారు. సంక్షేమం,

మిగతా 2వ పేజీలో..

## సింగరేణిలో 40 లక్షల మెట్రిక్
# టన్నుల బొగ్గు మాయం

- హరీష్ రావు ఆరోపణల నుంచి దృష్టి మరల్చే యత్నం
- తనపై నిందలు మోపి మళ్లీ జైలుకు పంపే కుట్రలు
- మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ఆరోపణ




**హైదరాబాద్, నీలగిరివార్త :**

సింగరేణిలో 40 లక్షల మెట్రిక్ టన్నుల బొగ్గు మాయంపై హరీష్‌రావు సంచలన ఆరోపణల నుంచి దృష్టిని మరల్చడానికే మంత్రులు తనపై అసత్య ప్రచారాలు చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ తెలిపారు. తెలంగాణ భవన్‌లో బుధవారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగరేణి కార్మిక సంఘం సమావేశంలో తాను మాట్లాడిన మాటలను వక్రీకరించి తనపై కాంగ్రెస్ ఎమ్మెల్సీలు డీజీపీకి ఫిర్యాదు చేసినట్లు సమాచారం ఉందని పేర్కొన్నారు. సింగరేణిని సీఎం బామ్మర్దికి అప్పగించారని ఆరోపించారు. తనపై తెలంగాణ ఉద్యమంలో 226 కేసులు ఉన్నాయని, సీసీఎస్ డార్క్ సెల్‌తో సహా హైదరాబాద్ నగరంలో అన్ని పోలీస్ స్టేషన్‌లో ఉన్నానని వెల్లడించారు. సింగరేణి కార్మికులు, ప్రజల ఓట్లతో రెండు సార్లు గెలిచాను. ప్రజల దృష్టిని మరల్చడానికి తన వ్యాఖ్యలను చీప్ ట్రిక్ కింద వాడారని

మిగతా 2వ పేజీలో..

## త్వరలో ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ



- ఇప్పటికే సుమారు లక్ష ఇళ్ల నిర్మాణం పూర్తి
- జీహెచ్ఎంసీ పరిధిలో 18వేల ఇళ్లు మంజూరు
- మీడియా సమావేశంలో మంత్రి పొంగులేటి

**హైదరాబాద్, నీలగిరివార్త :**

రాష్ట్రవ్యాప్తంగా త్వరలో ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ కార్యక్రమం చేపడతామని తెలంగాణ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఇప్పటికే సుమారు లక్ష ఇళ్ల నిర్మాణం పూర్తయిందని చెప్పారు. జూన్ చివరి నాటికి మరో లక్ష పూర్తవుతాయన్నారు. జీహెచ్ఎంసీ పరిధిలో 18వేల ఇళ్లు మంజూరు చేశామని మంత్రి వివరించారు. సచివాలయంలో సహచర మంత్రులు పొన్నం ప్రభాకర్, అజహరుద్దీన్‌తో కలిసి పొంగులేటి మీడియా సమావేశం నిర్వహించారు. తొలిదశలో హైదరాబాద్‌లో లక్ష ఇళ్లు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. దీనికి అవసరమైన కార్యాచరణ కోసం క్షేత్రస్థాయిలోకి వెళ్లాం. 13 చోట్ల స్థలాలు పరిశీలించాం. జీహెచ్ఎంసీలో స్థలం కొరతతో 18వేల ఇళ్లే ఇచ్చాం. పేదల ఇళ్ల కోసం విలువైన ప్రభుత్వ భూములను కేటాయిస్తున్నాం. జీవనోపాధికి అనుగుణంగా ఉండే ప్రాంతాల్లో, నివాసయోగ్యమైన ప్రదేశాల్లో ఇళ్లు నిర్మించి ఇస్తాం అని వివరించారు. పేదల ఆలోచనలు, సూచనలకు అనుగుణంగానే యుద్ధ ప్రాతిపదికన ఇళ్లు నిర్మిస్తాం. ఒక్క రూపాయి ఫీజు

మిగతా 2వ పేజీలో..

## రాత్రి 7.30 దాకా రిజిస్ట్రేషన్లు!

- పని వేళలు మార్పునకు సర్కారు నిర్ణయం
- రద్దీ దృష్ట్యా ఆఫీసు సమయం పొడిగింపు

రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో పెరుగుతున్న రద్దీని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. మే 29 నుంచి జూన్ 3 వరకు అన్ని రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అదనపు పని వేళ లు అమలు చేయనున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు.

2 లో..




## వక్ఫ్ భూముల గొడవలే కారణం

- న్యాయవాది హత్య కేసులో పోలీసుల నిర్ధారణ
- తండ్రీకొడుకులను అరెస్ట్ చేసిన పోలీసులు



**హైదరాబాద్, నీలగిరివార్త :**

న్యాయవాది మొయినుద్దీన్ హత్య కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ హత్య కేసులో ప్రమేయం ఉన్న హైదరాబాద్‌కు చెందిన రాజకీయ నేతతోపాటు ఆయన కుమారుడిని పోలీసులు బుధవారం అరెస్ట్ చేశారు. అనంతరం వారిని పోలీస్ స్టేషన్‌కు తరలించి.. విచారిస్తున్నారు. వక్ఫ్ బోర్డు నుంచి సదరు రాజకీయ నేతను తప్పించాలని న్యాయవాది మొయినుద్దీన్ తీవ్రంగా

మిగతా 2వ పేజీలో..

## సిద్దరామయ్య సీఎంగా తప్పకో!

- కర్నాటక ముఖ్యమంత్రికి కాంగ్రెస్ ఆదేశం
- కన్నడ సర్కారులో మారుతున్న సమీకరణాలు
- నేడు గవర్నర్ అపాయింట్‌మెంట్ కోరినట్లు సమాచారం
- 30న డికె శివకుమార్ ప్రమాణంపై ప్రచారం
- సిద్దరామయ్యను రాజ్యసభకు పంపాలని అధిష్టానం నిర్ణయం

**న్యూఢిల్లీ, నీలగిరివార్త :**

కర్నాటకం క్లైమాక్స్‌కు చేరినట్లు తెలుస్తోంది. కర్ణాటకలో నాయకత్వ మార్పుపై కాంగ్రెస్ అధిష్ఠానం చురుగ్గా పావులు కదుపుతోంది. మే 30వ తేదీ శనివారంనాడు కొత్త ముఖ్యమంత్రి ప్రమాణస్వీకారం చేసే అవకాశాలున్నాయని పార్టీ వర్గాల తాజా సమాచారం. కొత్త మంత్రివర్గంలో ముగ్గురు ఉపముఖ్యమంత్రులకు చోటు కల్పిస్తారని తెలుస్తోంది. వీరిలో షెడ్యూల్డ్ కులాలకు చెందిన ఒకరు,



ఓబీసీ వర్గానికి చెందిన మరొకరితో పాటు ఒక మహిళ ఉంటారు. కర్ణాటకలో నాయకత్వ మార్పునకు మార్గం సుగమం చేయాలని, జాతీయ స్థాయిలో కీలకమైన సంస్థాగత బాధ్యత చేపట్టాలని

మిగతా 2వ పేజీలో..

## పోలీస్ కస్టడీకి బండి భగీరథ్

**సీన్ రీ కన్‌స్ట్రక్షన్ కోసం మొయినాబాద్‌కు తరలింపు**

**హైదరాబాద్, నీలగిరివార్త :** పోక్సో కేసులో నిందితుడు బండి భగీరథ్‌ను బుధవారం పేట్ బషీరాబాద్ పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారు.అనంతరం అతడిని మొయినాబాద్‌లోని అరణ్య ఫామ్‌హౌస్‌కు తరలించారు. సీన్ రీకన్‌స్ట్రక్షన్ కోసం భగీరథ్‌ను

మిగతా 2వ పేజీలో..



## రాత్రి 7.30 దాకా రిజిస్ట్రేషన్లు!

- పని వేళలు మార్పునకు సర్కారు నిర్ణయం
- రద్దీ దృష్ట్యా ఆఫీసు సమయం పొడిగింపు

**హైదరాబాద్, నీలగిరివార్త :** రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో పెరుగుతున్న రద్దీని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. మే 29 నుంచి జూన్ 3 వరకు అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అదనపు పని వేళలు అమలు చేయనున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఉదయం 9:30 గంటల నుంచి రాత్రి 7:30 గంటల వరకు రిజిస్ట్రేషన్ సేవలు అందుబాటులో ఉంటాయని వెల్లడించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా స్లాట్ బుకింగ్‌ల సంఖ్యను కూడా పెంచాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అవసరమైతే మరికొన్ని రోజులు కూడా అదనపు సేవలు కొనసాగించే అవకాశం ఉందని మంత్రి తెలిపారు. రిజిస్ట్రేషన్ పక్రియలో వేగం, పారదర్శకత పెంచడంపై ప్రభుత్వం దృష్టి పెట్టిందన్నారు. అలాగే తహసీల్దార్ కార్యాలయాలతో సమన్వయం పెంచి, ప్రజలకు వేగవంతమైన సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు. ప్రజల సౌకర్యమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు.

# రైతుల కష్టం కన్నీటిపాలు

- పలు జిల్లాల్లో ఉరుములు, ఈదురుగాలుల వర్షం
- కల్లాల్లో తడిసిన ధాన్యంతో రైతుల ఆందోళన
- తక్షణమే ధాన్యం కొనుగోళ్లు చేయాలని డిమాండ్

**హైదరాబాద్, నీలగిరివార్త :**



భానుడి భగభగలతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న రాష్ట్ర ప్రజలకు భారీ వర్షంఎండల నుంచి ఉపశమనం కలిగించినా, అన్నదాతలక మాత్రం కన్నీరు మిగిల్చింది. మంగళవారం అర్ధరాత్రి నుంచి తెలంగాణలోని పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. అకాల వర్షాలకు పలు కొనుగోలు కేంద్లా ధాన్యం తడిసిపోయింది. కామారెడ్డి జిల్లాలో వర్షాలకు కల్లాల్లోని ధాన్యం కొట్టుకుపోయింది. సిద్దిపేట జిల్లా ముత్యాలో అత్యధికంగా 12.3 సెం.మీ. వర్షపాతం నమోదయింది. మహబూబానగర్ జిల్లా భూత్పూర్ మండలంలో 11 సెం.మీ., నాగర్‌కర్నూల్ జిల్లా తిమ్మాజీపేటలో 8.4 సెం.మీ., నల్గొండ జిల్లా గుండ్లపల్లిలో 6.2 సెం.మీ. వర్షం కురిసింది. సిరిసిల్ల, పెద్దపల్లి జిల్లాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడింది. పిడుగులు పడే అవకాశం ఉండటంతో వాతావరణ శాఖ ప్రజలను అప్రమత్తం చేసింది. ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లే ధాన్యం తడిసిపోయి నష్టపోతున్నామని రైతులు ఆరోపించారు. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని రైతుల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యంతో కాంటా పెట్టాల్సిన వడ్లు అకాల వర్షాలకు కండ్ల ముందే నీళ్లలో కొట్టుకుపోతుంటే రైతులు కన్నీటి పర్యంతమయ్యారు. ధాన్యం కొనుగోలు చేయకపోవడం, అరకొరా కొన్నా కాంటాలు పెట్టకపోవడం, నెలల తరబడి గన్నీ సంచులు అందక, మద్దతు ధర లభించక,తరుగు పేరుతో మిల్లర్ల దోపిడీ,తీరా కాంటాలు పెట్టాక లారీల కొరతతో లోడింగ్ చేయకపోవడంతో కల్లాల్లోనే ధాన్యం పంటలు తడిసి ముద్దయ్యింది. సకాలంలో కొనుగోలు చేసి ఉంటే తమకు నష్టం జరిగేది కాదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తడిసిన ధాన్యాన్ని మద్దతు ధరతో కొనాలని అన్నదాతలు డిమాండ్ చేస్తున్నారు.

## పోలీస్ కస్టడీకి బండి భగీరథ్

మొదటిపేజీ తరువాయి..

పోలీసులు ఈ ఫామ్‌హౌస్‌కు తీసుకెళ్లినట్ల తెలుస్తోంది. మరోవైపు భగీరథ్‌ను మూడు రోజులపాటు ప్రశ్నించేందుకు పోలీసులకు కోర్టు అనుమతి ఇచ్చింది. పోక్సో కేసులో అరెస్టయిన బండి భగీరథ్ చంచల్‌గూడ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న సంగతి తెలిసిందే. అతడిని కస్టడీకి కోరుతూ మేడ్చల్ మల్కాజ్‌గిరి కోర్టులో పోలీసులు పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన కోర్టు.. బండి భగీరథ్‌ను మూడు రోజుల పాటు పోలీసుల కస్టడీకి ఇస్తూ ఆదేశాలు జారీ చేసింది.దీంతో బండి భగీరథ్‌ను చంచల్‌గూడ జైలు నుంచి పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌కు పోలీసులు తరలించారు. అతడిని మూడు రోజుల పాటు పోలీసులు విచారించనున్నారు. బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తించడమే కాకుండా.. ఆమెపై అత్యాచారం చేశాడనే ఆరోపణలు బండి భగీరథపై వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో మే 16వ తేదీన అతడిని పేట్ బషీరాబాద్ పోలీసులు అరెస్ట్ చేశారు. బండి భగీరథ్ నుంచి మరిన్ని ఆధారాలు సేకరించాల్సి ఉందని.. వారం రోజుల పాటు అతడిని తమ కస్టడీకి ఇవ్వాలని కోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌లో పోలీసులు స్పష్టం చేశారు. కానీ కోర్టు మాత్రం భగీరథ్‌ను మూడు రోజుల వరకే పోలీసుల కస్టడీకి అనుమతి ఇచ్చింది.

## ఉగాండా మహిళలో ఎబోలా లక్షణాలు

- బెంగళూరుకు చేరుకున్న వెంటనే పరీక్షలు
- ఆస్పత్రిలో వైద్యుల పర్యవేక్షణలో చికిత్స



**బెంగళూరు :** ఆఫ్రికా దేశాల్లో వేగంగా వ్యాపిస్తోన్న ఎబోలాపై ప్రపంచవ్యాప్తంగా ఆందోళనలు నెలకొన్న క్రమంలో బెంగళూరులో ఉగాండాకు చెందిన మహిళకు ఈ వ్యాధి లక్షణాలు కన్పించాయి. దీంతో ఆమెను ఆస్పత్రికి తరలించారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆ మహిళ (28) ఈనెల 23న ఉగాండా నుంచి కెంపెగౌడ విమానాశ్రయంలో దిగారు. ఎబోలా ప్రభావిత ప్రాంతాల నుంచి వచ్చే ప్రయాణికులకు అధికారులు స్క్రీనింగ్ నిర్వహిస్తున్న క్రమంలో ఆ మహిళలో ఈ వ్యాధికి సంబంధించి తేలికపాటి లక్షణాలను గుర్తించారు. దీంతో ముందుజాగ్రత్త చర్యగా ఆమెను వెంటనే ఆస్పత్రికి తరలించారు. ఆమె శాంపిల్స్ సేకరించి, పరీక్షల కోసం పుణెలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీకి పంపించారు. రెండు రోజుల్లో వీటి ఫలితాలు వెలువడే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

## రెవెన్యూ శాఖలో పలువురు బదిలీ

**పలు జిల్లాల్లో తహసిల్దార్లను బదిలీ చేస్తూ ఆదేశాలు**

**హైదరాబాద్, నీలగిరివార్త :** తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖలో ప్రభుత్వం పలువురు అధికారులను బదిలీ చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల్లో పనిచేస్తున్న 12 మంది తహశీల్దార్లను బదిలీ చేస్తూ రెవెన్యూ శాఖ బుధవారం ఉత్తర్వులు జారీచేసింది. బదిలీ అయిన అధికారులకు తక్షణమే అమల్లోకి వచ్చేలా డిస్ట్రిక్ట్ రెవెన్యూ ఆఫీసర్లు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లుగా కొత్త పోస్టింగులను కేటాయించారు. ఈ బదిలీలకు సంబంధించిన పూర్తి నివేదికను, అధికారులు విధుల్లో చేరిన వివరాలను ప్రభుత్వానికి తక్షణమే సమర్పించాలని భూపరిపాలన ప్రధాన కమిషనర్‌తో పాటు సంబంధిత జిల్లా కలెక్టర్లను ప్రభుత్వం ఆదేశించింది. ఉత్తర్వుల ప్రకారం బదిలీ అయిన వారిలో నిర్మల్ తహశీల్దార్ మోతీరామ్ ఎ. ను మంచిర్యాల డీఆర్‌ఓగా, కరీంనగర్‌కు చెందిన బి. రాజేశ్వరిని పెద్దపల్లి డీఆర్‌ఓగా, పెద్దపల్లికి చెందిన కె.వై. ప్రసాద్‌ను జగిత్యాల డీఆర్‌ఓగా నియమించారు. అలాగే వనపర్తి నుంచి ఆర్. పాండును నాగర్‌కర్నూల్ డీఆర్‌ఓగా, ఖమ్మం నుంచి వి. రవికుమార్‌ను ములుగు డీఆర్‌ఓగా, మేడ్చల్-మల్కాజిగిరి నుంచి జె. స్వామిని కరీంనగర్ డీఆర్‌ఓగా, నాగర్‌కర్నూల్ నుంచి ఎ. పాండును కామారెడ్డి డీఆర్‌ఓగా బదిలీ చేశారు. వీరితో పాటు జనగామ తహశీల్దార్ సిహెచ్. శ్రీకాంత్‌ను మహబూబ్‌నగర్ స్పెషల్ కలెక్టర్ పీఏగా నియమించగా, ఎం. సుదర్శన్ రెడ్డి (సూర్యాపేట) ను సిద్దిపేట ఎస్డీసీగా, ఎం. రమాదేవి (ఖమ్మం) ను నల్గొండ ఎస్డీసీగా, జి. కుమారస్వామి (పెద్దపల్లి) ను సిరిసిల్ల ఎస్డీసీగా , ఎన్. వెంకట్ రెడ్డి (కరీంనగర్) ను కరీంనగర్ ఎస్డీసీ (ఎల్ఏ) గా బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది.

## సిద్ధరామయ్య సీఎంగా తప్పుకో!

మొదటిపేజీ తరువాయి..

ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను పార్టీ అధిష్ఠానం కోరినట్టు విస్తృత ప్రచారం జరు గుతోంది. రాహుల్ గాంధీ నుంచి నేరుగా ఈ సందేశం రావడంతో సిద్ధరామయ్య సైతం పదవి నుంచి తప్పుకునే అవకాశం ఉందని అంటున్నారు. తాజా సమాచారం ప్రకారం, ఈనెల 28న అపాయింట్‌మెంట్ ఇవ్వాలని గవర్నర్ తావర్‌చంద్ గెహ్లాట్‌ను సిద్ధరామయ్య కోరారు. అదేరోజు తన రాజీనామా పత్రాన్ని అందజేసి, తన డిప్యూటీ డీకే శివకుమార్ ముఖ్యమంత్రి పగ్గాలు చేపట్టేందుకు మార్గం సుగమం చేస్తారు. 'గురువారంనాడు అపాయింట్‌మెంట్ ఇవ్వాలని గవర్నర్‌ను ముఖ్యమంత్రి కోరిన మాట నిజమే' అని సిద్ధరామయ్య సన్నిహితుడు ఒకరు తెలిపారు. సిద్ధరామయ్య పదవి నుంచి తప్పుకోనున్నారనే ఊహాగానాల నేపథ్యంలో తన క్యాబినెట్ మంత్రులతో కీలకమైన బ్రేక్‌ఫాస్ట్ మీట్‌ను ఆయన గురువారం ఉదయం ఏర్పాటు చేయనున్నట్టు అధికారిక వర్గాల సమాచారం. కాగా, ఢిల్లీలో ఉన్న డీకే శివకుమార్ బుధవారం మధ్యాహ్నం బెంగళూరు చేరుకుని తిరిగి గురువారం హస్తినకు వెళ్లారు. ముఖ్యమంత్రి అధికారిక నివాసంలో జరిగే బ్రేక్‌ఫాస్ట్ సమావేశంలో పాల్గొనే అవకాశం ఉంది.కర్ణాటకలో నాయకత్వ మార్పిడి సజావుగా పూర్తి చేసేందుకు కేంద్ర నాయకత్వం గట్టి కసరత్తే చేస్తోంది.

## రైతుల ఆగ్రహంలో కాంగ్రెస్ కొట్టుకుపోతుంది

- ధాన్యం సేకరణలో ఎప్పుడూ లేనంత నిర్లక్ష్యం
- మాజీమంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి విమర్శ

**వనపర్తి, నీలగిరివార్త :**



రైతులకు దుర్భర పరిస్థితులు కల్పించిన కాంగ్రెస్ ప్రభుత్వం మట్టికొట్టుకుపోవడం ఖాయమని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. ధాన్యం కొనుగోలులో ప్రభుత్వంఘోరంగా విఫలమైందని ఆరోపించారు. బుధవారం బీఆర్ఎస్ శ్రేణులతో కలసి జిల్లాలోని పెద్దమందడి మండలంలో పలు గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నదాతలపై కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రపూరిత చర్యలకు పాల్పడుతోందని విమర్శించారు. ధాన్యం కొనుగోలులో ప్రభుత్వం విఫలమవడం రేవంత్ రెడ్డి చేతగానితనం, నిర్లక్ష్యమేనని ఆరోపించారు.రైతులకు ఉద్దేశపూర్వకంగానే సకాలంలో యూరియా ఇవ్వకుండా, కరెంట్ సరఫరాలో కోతలు పెడుతూ, కొనుగోలులో తీవ్ర జాప్యం చేస్తున్నారని మండిపడ్డారు. రైతులు విసిగిపోయి తమ ధాన్యాన్ని దళారులకు తక్కువ ధరకు అమ్ముకుంటే, ప్రభుత్వంపై భారం పడకుండా ఉంటుందని రేవంత్ కుట్ర చేస్తున్నారని తీవ్రంగా ఆరోపించారు. నాడు కేసీఆర్ పంట చేతికి రాగానే వెంటనే ధాన్యం కొనుగోలు చేసి, వారం రోజుల్లోనే నేరుగా రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేశారని గుర్తు చేశారు. నేడు రేవంత్ తుగ్లక్ పాలనలో రైతులు తమ ధాన్యాన్ని అమ్ముకోవడానికి కొనుగోలు కేంద్రాల్లోనే పడిగాపులు కాయాల్సి వస్తోందని దుయ్యబట్టారు.

## సింగరేణిలో 40 లక్షల మెట్రిక్ టన్నుల బొగ్గు మాయం

మొదటిపేజీ తరువాయి..

విమర్శించారు. సీఎం కార్యాలయం డైరెక్షన్ మేరకు తనను ట్రోల్ చేస్తున్నారని వివరించారు. మరోసారి తనపై కేసు పెట్టి జైలుకు పంపుతారేమోనన్న అనుమానం వ్యక్తం చేశారు . క్యాతనపల్లి మున్సిపాలిటీ చైర్మన్,వైస్ చైర్మన్ ఎన్నిక సందర్భంగా ఇబ్బందులు పెట్టి జైలుకు పంపారని గుర్తు చేశారు. . ఫార్మా కంపెనీని కాలుస్తా అన్న జడ్చర్ల ఎమ్మెల్యేపై, నరుకుతా అన్న రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ ఠాగూర్‌పై కేసులు ఎందుకు పెట్టలేదని ప్రశ్నించారు. నాడు ప్రగతి భవన్‌ను బాంబులు పెట్టి పేల్చాలని పీసీసీ అధ్యక్షుడి హోదాలో మాట్లాడిన రేవంత్ రెడ్డిపై కేసు పెట్టాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పట్ల ఏ వర్గం సంతృప్తిగా లేదని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో కాంగ్రెస్ ప్రభుత్వం తనను టార్గెట్ చేసింది. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి టార్గెట్ చేస్తోందని ఆరోపించారు. శ్రీలంకలో,బంగ్లాదేశ్ లో ప్రజలు తిరగబడునట్లు తెలంగాణలోను ప్రజల తిరుగుబాటు వస్తుందని వెల్లడించారు. సీఎం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పర్యటించే లోగా రైతుల సమస్యలు తీర్చాలని డిమాండ్ చేశారు. మీడియా సమావేశంలో బీఆర్ఎస్ నేతలు గెల్లు శ్రీనివాస్ యాదవ్ ,ఫ్లలె రవికుమార్ , కురువ విజయ్ కుమార్ , తుంగ బాలు , పడాల సతీష్ రాజేష్ ,రవీందర్ రెడ్డి ,హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# కల్లాలు.. అల్లకల్లోలం

మొదటిపేజీ తరువాయి..



నాయకులు, కార్యకర్తలు తక్షణమే తమ తమ పరిధిలో అకాల వర్షాల వల్ల ప్రభావితమైన అన్ని మార్కెట్ యార్డులు, కొనుగోలు కేంద్రాలను సందర్శించాలని ఆదేశించారు. రైతుల పక్షాన నిలబడి ఈ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని, తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసేలా, రైతులకు న్యాయం జరిగేలా రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ఒత్తిడి పెంచాలని దిశానిర్దేశం చేశారు. మార్కెట్ యార్డుల్లో తడిసిన వరి, మొక్కజొన్న తదితర ధాన్యాన్ని తేమ శాతం, తరుగు లాంటి ఎలాంటి సాకులు చెప్పకుండా బేషరతుగా కనీస మద్దతు ధరకు ద ప్రభుత్వమే కొనుగోలు చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. వర్షాలకు పంట నష్టపోయిన రైతులందరికీ వెంటనే నష్టపరిహారం అందించి ఆదుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మొద్దునిద్ర వీడి, తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

## సంస్కరణలకు, విజన్ పాలిటిక్స్‌కు తెలుగుదేశం నాంది

మొదటిపేజీ తరువాయి..



అభివృద్ధి సుపరిపాలనను టీడీపీ పరిచయం చేసిందని ప్రస్తావించారు. జెండర్ ఈ క్వాలిటీ, సామాజిక సమస్యలపై తెలుగుదేశం పోరాడిందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. జాతీయ జెండా దేశానికి గౌరవం.. పసుపు జెండా తెలుగువారి ఆత్మవిశ్వాసమని అన్నారు. రెండ్రోజుల పాటు జరిగే మహానాడు ప్రారంభం సందర్భంగా ఆయనమాట్లాడారు. సంస్కరణలకు, విజన్ పాలిటిక్స్‌కు నాంది తెలుగుదేశమని తెలిపారు. దేశ రాజకీయాలకు దిక్సూచిగా నిలిచిన పార్టీ తెదేపా అని కొనియాడారు. జాతీయ రాజకీయాల్లో కీలకంగా వ్యవహరించిన ఏకైక ప్రాంతీయ పార్టీ మనదని గుర్తుచేశారు. మహిళా రిజర్వేషన్లు సాధించి చరిత్ర తిరగరాస్తామని ధీమా వ్యక్తం చేశారు. కూడు, గూడు నీడ లాంటి సంక్షేమ విధానాలతో తెదేపా ఆవిర్భవించిందని గుర్తు చేశారు. 45 ఏళ్లుగా ప్రజా సమస్యలపై తెదేపా పోరాటం చేస్తూనే ఉందన్నారు.దాడులు, హింస, హత్యా రాజకీయాలు,అక్రమ కేసులు, వేధింపులు వచ్చినా ప్రజా పోరాటాలు ఆపలేదని గుర్తుచేశారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా.. ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నాం. మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కల్పించాం. మహిళల వంటింటి కష్టాలు తగ్గేందుకు నాడు గ్యాస్ కనెక్షన్ ఉచితంగా ఇచ్చాం. నేడు ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. ఆడబిడ్డలకు ఆర్థిక, సామాజిక గౌరవమిస్తున్నాం. ఎన్టీఆర్ హయాంలో మహిళలకు ఆస్తి హక్కు కల్పించాం. తల్లికి వందనం వంటి అనేక పథకాలు అమలు చేస్తున్నాం. మహిళల రక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నాం. ఆడబిడ్డల జోలికి వస్తే అదే చివరి రోజు అని నిరూపించాం. గంజాయి, డ్రగ్స్‌పై అత్యంత కఠినంగా ఉన్నాం. సోషల్ సైకోల తాటతీసి. మహిళల గౌరవాన్ని కాపాడుతాం. నాడు ఒక్క ఐటీనే.. యువత తల రాత మార్చింది. తలసరి ఆదాయం, జీవన ప్రమాణాలు పెరిగాయి. ఏఐ, క్వాంటమ్, డేటా సెంటర్లు వంటివన్నీ రాష్ట్రానికి వస్తున్నాయి. 23 నెలల్లో రూ. 23 లక్షల కోట్ల పెట్టుబడులు, 23 లక్షల మందికి ఉద్యోగాలు వస్తాయి. 20 లక్షల మందికి ఉద్యోగాలిస్తామని చెప్పాం.ఎంవోయూలన్నీ పూర్తయితే ఇది సాధ్యమే. ఒకప్పుడు ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌పై మాట్లాడాం. ఇప్పుడు గేర్ మార్చాం.. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌పై మాట్లాడుతున్నాం. ఏ ప్రాజెక్టు వచ్చినా మాటల్లో కాదు.. చేతల్లో చూపిస్తున్నాం. 288 ప్రాజెక్టులు ప్రారంభించే రోజు కూడా నిర్ణయించేశాం అని సీఎం తెలిపారు. వర్చువల్ మహానాడు కారణంగా వాహనాల హోరు తగ్గిందేమో కానీ... కార్యకర్తల్లో జోరు మాత్రం తగ్గలేదని సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు.

## బాయ్‌బాయ్.. బాహాబాహీ!

మొదటిపేజీ తరువాయి..

మంత్రి అజహరుద్దీన్ అక్కడి నుంచి వెళ్లిపోయారు. సమావేశం ముగిసినట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించారు. హైదరాబాద్‌లోని గాంధీ భవన్ సర్ ప్రక్రియపై చర్చించేందుకు బుధవారం ఏర్పాటు చేసిన సమావేశం తీవ్ర ఉద్రిక్తతకు వేదికైంది. పార్టీ సీనియర్ నేత, మంత్రి మహ్మద్ అజారుద్దీన్ పక్కన కూర్చొనే విషయంలో కాంగ్రెస్ నాయకులు ఫిరోజ్‌ఖాన్, కార్వాన్ ఇన్ చార్జ్ ఉస్మాన్ అల్‌హాజీ మధ్యఘర్షణ చోటుచేసుకుంది. మొదట ఇద్దరి మధ్య మాటల యుద్ధంతో ప్రారంభమైన ఈ గొడవ కాస్తా శృతిమించి ఒకరి చొక్కాలు ఒకరు పట్టుకునే వరకు వెళ్లింది. ఈ క్రమంలోనే ఆగ్రహంతో ఉస్మాన్.. ఫిరోజ్‌ఖాన్‌ను గట్టిగా తోసేయడంతో కింద పడిపోయారు. సీనియర్ నేతల సమక్షంలోనే ఈ రసాభాస జరగడంతో అక్కడ ఉన్న పార్టీ శ్రేణులు ఒక్కసారిగా షాక్‌కు గురయ్యాయి. ఈ గొడవ మరింత పెద్దది కాకుండా ఉండేందుకు అక్కడే ఉన్న సీనియర్ నేత వి.హనుమంతరావు జోక్యం చేసుకుని అడ్డుకునే ప్రయత్నంచేశారు. వీహెచ్‌ను కూడా పక్కకు తోసేసేందుకు ప్రయత్నించడంతో వాతావరణం మరింత వేడెక్కింది. వెంటనే అప్రమత్తమైన మిగతా కాంగ్రెస్ నాయకులు, భద్రతా సిబ్బంది మధ్యలో దూరి ఇరువర్గాలను విడదీయడంతో పరిస్థితి అదుపులోకి వచ్చింది.

## త్వరలో ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ

మొదటిపేజీ తరువాయి..



కూడా తీసుకోకుండా మహిళల పేరు మీద రిజిస్ట్రేషన్ న్ చేస్తాం. సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ఇళ్ల పంపిణీ జరుగుతుంది. బీఆర్ఎస్ ప్రభుత్వం నియోజకవర్గానికి 10 ఇళ్లు కూడా నిర్మించలేదు. మా ప్రభుత్వం వచ్చాక ఒక్కో నియోజకవర్గానికి 3,500కు పైగా ఇళ్లు ఇచ్చాం. రెండో విడతలో 2వేల ఇళ్లు కేటాయిస్తాం అని పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఇదిలావుంటే ఇందిరమ్మ ఇళ్లపై బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌కు, తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో కేటీఆర్‌కు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి బుధవారం హైదరాబాద్‌లో సవాల్ విసిరారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో నిర్మించిన ఇళ్ల కంటే ఎక్కువ కడితేనే తాను వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తానని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. లేదంటే ఎమ్మెల్యేగా కూడా పోటీ చేయనని పేర్కొన్నారు. మీకంటే ఎక్కువ ఇళ్లు నిర్మిస్తే.. మీరు పోటీకి దూరంగా ఉంటారా? అంటూ కేటీఆర్‌ను పొంగులేటి శ్రీనివాసరెడ్డి సవాల్ విసిరారు. వీరిద్దరి మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. తెలంగాణ రాజధాని హైదరాబాద్ మహానగరంలో ఒక్క ఇందిరమ్మ ఇల్లు కట్టినట్లు నిరూపించినా తాను రాజకీయ సన్యాసం తీసుకుంటానని ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వానికి బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ సవాల్ విసిరారు. ఈ సవాల్‌పై మంత్రి పొంగులేటి ట్విట్టర్ వేదికగా స్పందించారు. మే 23వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో హైదరాబాద్‌లోని 3 కార్పొరేషన్ల పరిధిలో లక్ష ఇందిరమ్మ ఇళ్లు నిర్మించాలని నిర్ణయించినట్లు తెలిపారు. అధికారంలోకి వచ్చిన తొలి రెండున్నర ఏళ్లలోనే రాష్ట్రంలో 4.5 లక్షల ఇళ్లు నిర్మిస్తున్నామన్నారు. ఇందిరమ్మ పాలన అంటే ఏమిటో గ్రామాల్లోకి వెళ్లి ఆ ఇళ్లు కట్టుకున్న కుటుంబాలను అడిగితే తెలుస్తుందని కేటీఆర్‌కు ఆయన స్పష్టం చేశారు.ఫామ్‌హౌస్‌లలో ఉంటే ఏం తెలుస్తుందంటూ కేటీఆర్‌కు మంత్రి పొంగులేటి చురకలంటించారు. అలాగే జూన్ 1వ తేదీన మరో 2.5 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు సీఎం శ్రీకారం చుట్టనున్నారని వివరించారు. అసెంబ్లీ ఎన్నికల నుంచి నిన్న మొన్నటి వరకు జరిగిన ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటిందని కేటీఆర్‌కు పొంగులేటి గుర్తు చేశారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు వీఆర్ఎస్ ఇచ్చేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని కేటీఆర్‌కు పొంగులేటి స్పష్టం చేశారు. దాంతో మీరు ప్రత్యేకంగా రాజకీయ సన్యాసం తీసుకోనక్కర్లేదరటూ కేటీఆర్‌కు మంత్రి పొంగులేటి వ్యంగ్యంగా అన్నారు.

## వక్ఫ్ భూముల గొడవలే కారణం

మొదటిపేజీ తరువాయి..



ప్రయత్నించారు. దీంతో రూ. 15 లక్షల సుపారీ ఇచ్చి.. న్యాయవాదిని ఈ తండ్రికొడుకులు హత్య చేయించినట్లు తెలుస్తోంది. హైదరాబాద్‌లోని మలక్‌పేట, లక్డీకాపూల్, మల్లేపల్లి భూముల వివాదంలో ఈ న్యాయవాది హత్య జరిగిందని పోలీసుల విచారణలో వెల్లడయింది. వక్ఫ్ బోర్డు భూముల రక్షణ కోసం ప్రముఖ న్యాయవాది ఖాజా మొయినుద్దీన్ పోరాడుతున్నారు. మే 23వ తేదీన మాసబ్ ట్యాంక్ సమీపంలో మొయినుద్దీన్.. తన కారు ఎక్కుతున్నారు. అదే సమయంలో వెనుక నుంచి వచ్చిన ఓ కారు ఆయన్ని బలంగా ఢీకొట్టి.. అక్కడి నుంచి వెళ్లిపోయింది. ఈ విషయాన్ని గమనించిన మొయినుద్దీన్ కుటుంబ సభ్యులు.. వెంటనే ఆయన్ని సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మొయినుద్దీన్ మరణించారు. ఘటనపై తొలుత పోలీసులు హిట్ అండ్ రన్ కేసుగా నమోదు చేశారు. ఈ ఘటనపై పలు సందేహాలు వ్యక్తం కావడంతో.. ఈ కేసును పోలీసులు లోతుగా దర్యాప్తు చేశారు. ఈ ఘటన జరిగిన ప్రదేశంలో సీసీ టీవీ కెమెరా ఫుటేజ్‌లను పోలీసులు జల్లెడ పట్టారు. న్యాయవాదిని ఢీకొట్టిన కారుకు నెంబర్ ప్లేట్ లేకపోవడంతో.. ఈ పక్కా ప్లాన్ ప్రకారం జరిగిన హత్యగా పోలీసులు నిర్ధారించుకున్నారు. దీంతో నిందితుల గాలింపు కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. వక్ఫ్ భూముల విషయంలోనే ఈ హత్య జరిగినట్లు పోలీసులు నిర్ధారించారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

# నిరుద్యోగ యువతకు సువర్ణ అవకాశం.

## న్యాక్ ద్వారా శిక్షణ ఉపాధి కల్పన కార్యక్రమం..

### సద్వినియోగం చేసుకోవాలని కోరిన కలెక్టర్ ఇలా త్రిపాఠి..

**విజయభారతి నిజామాబాద్, మే 27 :**

నిజామాబాద్ జిల్లాలోని నిరుద్యోగ యువతకు విరివిగా ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో నేష్నల్ అకాడమీ ఆఫ్ కన్ స్ట్రక్షన్ (న్యాక్) ద్వారా ఎలక్ట్రిషియన్, ప్లంబర్, మేసన్, టైలరింగ్ ట్రేడ్లలో మూడు నెలల శిక్షణ కార్యక్రమం ప్రారంభించబడుతోందని కలెక్టర్ ఇలా త్రిపాఠి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మూడు నెలల శిక్షణ కాలానికి గాను రూ. 18,000 రుసుము ఉండగా, జిల్లా యంత్రాంగం తరపున 50 శాతం రాయితీని కల్పిస్తామని అన్నారు. అభ్యర్థులు కేవలం రూ. 9000 రుసుము(నెలకు మూడు వేల చొప్పున) మాత్రమే చెల్లించి, పై ట్రేడ్ లలో శిక్షణ పొందవచ్చని సూచించారు. శిక్షణ కాలంలో అనుభవజ్ఞులైన ట్రైనర్లచే అభ్యర్థులకు నైపుణ్యాభివృద్ధి కోసం ప్రాక్టికల్స్ తో పాటు థియరీలో నాణ్యమైన శిక్షణ అందించబడుతుందని అన్నారు. శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకున్న అభ్యర్థులకు ఉపాధి అవకాశాలు కూడా కల్పించబడతాయని కలెక్టర్ తెలిపారు. శిక్షణసందర్భంగా ఉచిత యూనిఫామ్, ఉచిత స్టేషనరీ, అధునాతన, సాంకేతికతతో కూడిన యంత్ర పరికరాలతో ప్రాక్టికల్ ట్రైనింగ్, అనుభవజ్ఞులైన ఇన్స్ట్రక్టర్లచే సమర్థవంతమైన శిక్షణ, న్యాక్ ద్వారా గుర్తింపు పొందిన సర్టిఫికేట్ అందిచబడతాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వంచే గుర్తింపు కలిగిన న్యాక్ సంస్థ ద్వారా ఇదివరకు వివిధ ట్రేడ్లలో విజయవంతంగా శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు పూర్తి స్థాయిలో 100 శాతం ఉపాధి అవకాశాలు కల్పించబడినాయని కలెక్టర్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. శిక్షణ తరగతులను న్యాక్ అధికారులు



కట్టుదిట్టంగా పర్యవేక్షణ జరుపుతారని, అభ్యర్థులకు నాణ్యమైన శిక్షణ అందేలా కృషి చేస్తారని అన్నారు.పదవ తరగతి ఆ పై విద్యార్హతలు కలిగి ఉండి, 18 నుండి 35 సంవత్సరాల మధ్య వయస్సు గల నిరుద్యోగ యువతీ, యువకులు ప్రస్తుతం ఎలక్ట్రిషియన్, ప్లంబర్, మేసన్, టైలరింగ్ ట్రేడ్లలో మూడు నెలల శిక్షణ పొందేందుకు అర్హులని సూచించారు. ఆసక్తి, అర్హత కలిగిన వారు 2026 జూన్ 09వ తేదీ లోపు నిజామాబాద్ కలెక్టరేట్ సమీపంలో గల న్యాక్ కేంద్రంలో నేరుగా దరఖాస్తులను అందించవచ్చని అన్నారు. వివరాలకు న్యాక్ కేంద్రం సహాయ సంచాలకులు లింబాద్రి, సెల్ నెంబర్: 9296507557 ను సంప్రదించవచ్చని సూచించారు. ఈ అవకాశాన్ని జిల్లాలోని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు....

# కోదాడలో వర్చువల్‌గా మహానాడు భారీగా తరలివచ్చిన తెదేపా శ్రేణులు.

## కోదాడలో తెదేపా మహానాడు కోలాహలం...

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: మే 27**

మునగాల:నల్గొండ పార్లమెంటు నియోజకవర్గ వ్యాప్తంగా నిర్వహించిన తెలుగుదేశం పార్టీ పండుగ మహానాడు బుధవారం కోదాడ లో ఘనంగా నిర్వహించారు. మహానాడు కోఆర్డినేటర్లు ముత్తినేని సైదేశ్వర రావు, ఓరుగంటి ప్రభాకర్ ల ఆధ్వర్యంలో వర్చువల్ పద్ధతిలో ఏర్పాటు చేసిన ఈ మహాసభకు ఉమ్మడి జిల్లా నలుమూలల నుంచి తెదేపా శ్రేణులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు భారీ సంఖ్యలో తరలివచ్చారు.? ముందుగా పార్టీ జెండాను ఆవిష్కరించి ఎన్టీఆర్ కు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం సభలో లైవ్ స్క్రీన్ల ద్వారా అధినాయకత్వ సందేశాన్ని కార్యకర్తలు ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ పట్ల నేటికీ ప్రజల్లో ఏమాత్రం అభిమానం తగ్గలేదని రాబోయే రోజుల్లో ప్రజా సమస్యలపై మరింతగా పోరాడుతామన్నారు. నాయకులు సభా వేదిక పైకి తరలివచ్చి ఐక్యతను చాటుతూ కలిసికట్టుగా పనిచేసి తెలుగుదేశం పార్టీని బలోపేతం చేద్దామని జై తెలుగుదేశం, జై చంద్రబాబు, ఎన్టీఆర్ అమర్ హై అంటూ నినాదాలు చేశారు. చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈసమావేశంలో సాగర్ ఇన్చార్జి మువ్వ అరుణ్ కుమార్, హుజూర్నగర్ మండవ వెంకటేశ్వర్లు, చాగంటి వెంకటేశ్వరరావు, జడ రాములు, కొల్లు సత్యనారాయణ,భయ్యా నారాయణ, కొల్లు నరసయ్య, సాతులూరి గురవయ్య, బండ్లమూడి వెంకటేశ్వరరావు, గుండు నాగేశ్వరరావు, పిట్టల శోభన్ బాబు, కోలా శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.





# బక్రీద్ సందర్భంగా ఖుర్బానీ లో గోవు లను కోయ వద్దు..

## ప్రభుత్వ నిర్ణయానికి ముస్లిం సోదరులు కట్టుబడి ఉండాలి...

### జాతీయ స్థాయిలో మత పెద్దల నిర్ణయం మేరకు గోవుల ను వధించ వద్దు.....

### ఆవును జాతీయ జంతువుగా గుర్తించాలి...

### కోదాడ పెద్ద మసీదు ఇమామ్ మౌలానా అబ్దుల్ ఖాద్రి సాహెబ్.....

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: మే 27**

మునగాల: బక్రీద్ పర్వదినం సందర్భంగా ఖుర్బానీ లో గోవులను కోయ వద్దని కోదాడ పెద్ద మసీదు ఇమామ్ మౌలానా అబ్దుల్ ఖాద్రి సాహెబ్ అన్నారు. బుధవారం కోదాడ పెద్ద మసీదులో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గోవులను వధించ వద్దని ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాలను ముస్లింలందరూ పాటించాలని పిలుపునిచ్చారు. జాతీయస్థాయిలో మత పెద్దలు ఈ నిర్ణయం తీసుకున్నారని వారి నిర్ణయం మేరకు గోవులను కుర్బానీ ఇవ్వ వద్దన్నారు. ఆవును జాతీయ జంతువుగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించాలని డిమాండ్ చేశారు. సర్వ మతాలను గౌరవించాలని, ఎవరి మనోభావాలను దెబ్బతీయ వద్దని అన్నారు. భారతదేశం లౌకిక భారతదేశం అని, దేశంలో అందరూ అన్నదమ్ముల వలె కలిసి ఉండాలన్నారు. బక్రీద్ పర్వదినాన్ని ఆనందోత్సవాలతో జరుపుకోవాలన్నారు. చట్టానికి వ్యతిరేకంగా వ్యవహరించ వద్దన్నారు. ఈ సమావేశంలో మత పెద్దలు ఎస్ కే ముఫ్టీ అతహర్,మౌలానా అహమ్మద్ నాద్వి,మౌలన అయూబ్, మౌలన హామీ ద్, మౌలానా అతహార్,ఆఫీస్ సిరాజ్, ముక్తి అబ్దుల్ ఖాదిర్, షమ్మీ, జహీర్,కాజా, బాబు సాహెబ్ తదితరులు పాల్గొన్నారు......

# జూన్ 1న పంచాయితీ కార్మికుల మహాధర్నాను జయప్రదం చేయండి

## కార్మికుల సమస్యలు పరిష్కరించాలని" బకాయి వేతనాలు చెల్లింపు చెయ్యాలి

### సి.ఐ.టీ.యు.జిల్లాకమిటీసభ్యులు బచ్చలకూరి స్వరాజ్యం

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: మే 27**

మునగాల:గ్రామపంచాయితీ కార్మికులను పర్మినెంట్ చెయ్యాలి వేతనాలను పెంచాలని సీఐటీయూ జిల్లాకమిటీసభ్యులు బచ్చలకూర స్వరాజ్యం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

బుధవారం సుందరయ్య భవనం లో గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు అనుబంధసంఘం దార రవికుమార్ అధ్యక్షతన జరిగిన మండలకమిటీ సమావేశంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం మాట్లాడుతూ, గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని మల్టీపర్పస్ వర్కర్ పని విధానాన్ని రద్దు చేయాలని కార్మికులకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని ఆన్లైన్ లో గతంలో నమోదు కాని పేర్లను నమోదు చేయాలని, ప్రభుత్వమే కార్మికుల వేతనాలకు బడ్జెట్ కేటాయించాలని, బకాయి వేతనాలను వెంటనే చెల్లించాలని కోరుతూ.పంచాయితీ కార్మికుల మహాధర్నా జూన్ 1 న మండల కేంద్రం వద్ద జరుగు ధర్నాను జయప్రదం చేయాలని ఈ సందర్భంగా కార్మికులకు పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో జిపి వర్కర్స్ జిల్లాకమిటీసభ్యులు ఎం వెంకటేశ్వర్లు, డి రవికుమార్,టి ముత్తయ్య, టి చంద్రశేఖర్, జె బజార్, ఆర్ వెంకన్న, బి నర్సయ్య, డి రాజు, మల్సూర్, టి కుమారి, తదితరులు పాల్గొన్నారు.

# మహిళల భద్రత పై అవగాహన

**గట్టుపల్,నీలగిరి వార్తా ప్రతినిధి, మే 27 :**

గట్టుప్పల మండలం లోని తెరటపల్లి గ్రామ అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాసంలో భాగంగా బుధవారం మహిళల భద్రత పోక్సో యాక్ట్ చట్టం పై అవగాహన కల్పించారూ.18 సంవత్సరల లోపు ఉన్న పిల్లలపై లైంగిక దాడి చేస్తే కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు.ఎవరైనా లైంగిక వేధింపులకు గురి చేస్తే 1098 నెంబర్ కు సమాచారం ఇవ్వాలని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సింగం వెంకటేశ్వర్లు, గ్రామ కార్యదర్శి శివకుమార్, అంగన్వాడీ టీచర్స్ తేలుకుంట్ల ఉషారాణి, బొట్టప్రమీల ఏఎన్ఎం, ఆశా వర్కర్లు, వార్డు మెంబర్లు గ్రామంలో ,,తల్లులు పిల్లలు తదితరులుపాల్గొన్నారు.

# పిడుగుపాటుకు రెండు పాడి గేదెలు మృతి

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణం కాచారం గ్రామ శివారు వల్లపు కౌసల్య పొలంలో నడింవాగు వద్ద వ్యవసాయ భూమిలో రాత్రి కురిసిన వర్షానికి పిడుగు ప్రమాదానికి గురై రెండు పాడి గేదెలు మరణించాయి. వీటి విలువ సుమారుగా రెండు లక్షలు నష్టపోయినట్లు ఆ రైతు బాధను వ్యక్తపరుస్తున్నాడు. తన ఉపాధి కోల్పోయినట్లుగా బాధపడుతున్నాడు.కావున ప్రభుత్వం ఆర్థిక సాయం కోరుతున్నాడు.



# కొండమల్లేపల్లిలో పిడుగు పడి గేదె మృతి

## నష్టపరిహారం అందించాలని విజ్ఞప్తి

**దేవరకొండ నీలగిరి వార్త**


కొండమల్లేపల్లిలో పిడుగు పడి ఒక గేదె మృతి చెందిన సంఘటన మంగళవారం రాత్రి చోటు చేసుకుంది. పట్టణానికి చెందిన నల్లగాసు మల్లేష్ కు చెందిన గేదేను ఇంటివద్ద కట్టేశాడు.ఉరుములు మెరుపులతో కూడిన బారీ వర్షం రావడంతో తెంపుకొని బయటకెళ్ళింది. అదే సమయంలో ఉరుములు మెరుపులతో కూడి పిడుగు పడటంతో గేదె మృతి చెందిందని మల్లేష్ తెలిపాడు. గేదె లక్ష యాభై వేల రూపాయల విలువ చేస్తుందని ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని రైతు కోరాడు.




# పదవ తరగతిలో సత్తా చాటిన ధర్మపురం సిరి చందన. ఘనంగా సన్మానించిన కుటుంబ సభ్యులు.

**నీలగిరి వార్త, కొండమల్లేపల్లి:**

పదవ తరగతి ఫలితాల్లో మండల స్థాయిలో అత్యుత్తమ మార్కులు సాధించి ప్రతిభ కనబరిచిన ధర్మపురం సిరి చందనను బుధవారం రోజున ఆమె కుటుంబ సభ్యులు ఘనంగా సన్మానించారు. పి.ఏ.పల్లి గ్రామానికి చెందిన ధర్మపురం రవి - జయమల దంపతుల కుమార్తె ధర్మపురం సిరి చందన కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని సాయి సిద్ధార్థ హైస్కూల్‌లో 2025-26 విద్యా సంవత్సరానికి గానూ పదవ తరగతి పూర్తి చేసింది. ఇటీవల విడుదలైన ఫలితాల్లో సిరి చందన 600 మార్కులకు గానూ 574 మార్కులు సాధించి ఘన విజయం సాధించింది. తద్వారా కొండమల్లేపల్లి మండలంలోనే అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థుల్లో ద్వితీయ స్థానంలో (మండల్ సెకండ్) నిలిచింది. మండల స్థాయిలో ద్వితీయ స్థానం సాధించి గ్రామానికి, పాఠశాలకు మంచి పేరు తెచ్చిన సిరి చందన ప్రతిభను అభినందిస్తూ ఆమె మామగారైన గ్యార యాదగిరి - సరిత, రాధిక కుటుంబ సభ్యులు ప్రత్యేకంగా సన్మానం చేశారు. సిరి చందనకు పూలమాల వేసి, శాలువాతో సత్కరించి మిఠాయిలు తినిపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిరి చందన భవిష్యత్తులో మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, మరిన్ని ఉత్తీర్ణతలు సాధించి, ఉన్నతమైన ప్రభుత్వ ఉద్యోగాన్ని సాధించి తల్లిదండ్రులకు, ఊరికి మరియు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షిస్తూ మనస్ఫూర్తిగా ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బంధువులు పాల్గొని విద్యార్థినికి శుభాకాంక్షలు తెలిపారు.




# ఈదురు గాలుల బీభత్సం లేచిపోయిన హోటల్ పైకప్పు.

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: మే 27**

మునగాల:కోదాడ పట్టణ సమీపంలోని దుర్గాపురం క్రాస్ రోడ్డు వద్ద మంగళవారం కురిసిన అకాల వర్షం, ఈదురు గాలులు తీవ్ర బీభత్సాన్ని సృష్టించాయి. గాలుల ధాటికి ఇక్కడ నిర్వహిస్తున్న ఒక హోటల్ పైకప్పు రేకులు పూర్తిగా లేచిపోయి భారీ నష్టం వాటిల్లింది. ప్రమాద సమయంలో హోటల్‌లో ఉన్నవారంతా అప్రమత్తమై సమయానికి బయటకు పరుగులు తీయడంతో పెద్ద ప్రాణాపాయం తప్పింది.ఈ ప్రమాదంలో హోటల్‌లోని ఫ్రిజ్‌లు, కూలర్లు, ఫ్యాన్లు, వంట సామాగ్రితో పాటు పైకప్పు రేకులు పూర్తిగా ధ్వంసమయ్యాయి. సుమారు రూ.5 లక్షల వరకు ఆస్తి నష్టం వాటిల్లిందని హోటల్ యజమాని జమళ్ళపూడి వేణు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం, సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి నష్టాన్ని అంచనా వేసి, తమను ఆర్థికంగా ఆదుకోవాలని బాధితుడు కన్నీరుమున్నీరయ్యాడు.

# రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ధాన్యం కొనుగోలు మంత్రి గడ్డం వివేకానంద

**నీలగిరి వార్త,, మంచిర్యాల :**

ప్రభుత్వం రైతు సంక్షేమంలో భాగంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టిందని రాష్ట్ర కార్మిక ఉపాధి శిక్షణ కర్మాగార గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. బుధవారం జిల్లాలోని జైపూర్ మండలం టేకుమట్ల గ్రామంలో గల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ జైపూర్ ఏ సి పి వెంకటేశ్వర్లు మండల తహసీల్దార్ వనజ రెడ్డి అధికారులతో కలిసి సందర్శించి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం రైతు సంక్షేమంలో భాగంగా అనేక కార్యక్రమాలు చేపడుతుందని ఈ క్రమంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతుల ఖాతాలలో నగదు జమ చేయడం జరుగుతుందని ప్రతి సంవత్సరం ఎకరానికి 25 క్వింటాళ్ల ధాన్యం వచ్చేదని ఈసారి 28 నుండి 32 క్వింటాళ్ల ధాన్యం దిగుబడి వస్తుందని జూన్ 6వ తేదీ వరకు ప్రతి సంవత్సరం కొనుగోలు లక్ష్యం పూర్తి అయ్యేదని ఈ సంవత్సరం 4వ తేదీ వరకు 1 లక్ష 70 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యాన్ని పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. రైతుల సంక్షేమంలో భాగంగా పెద్దపల్లి లో 2 గోదాములు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని పశ్చిమ బెంగాల్ లో జరిగిన ఎన్నికల నేపథ్యంలో హమాలీల కొరత ఏర్పడినందున స్థానికంగా హమాలీలను తీసుకొని ధాన్యం ఎగుమతి దిగుమతులను వేగవంతం చేయడం జరిగిందని లారీలు సమకూర్చడం కొరకు సింగరేణి సంస్థతో మాట్లాడగా లారీలను అందించేందుకు సంస్థ సిద్ధంగా ఉందని 10 ఇసుక లారీలను సైతం ఏర్పాటు చేయడం జరిగిందని కొందరు ఉద్దేశ పూర్వకంగా రైతులను ఆందోళన చేపట్టే దిశగా రెచ్చగొడుతున్నారని పార్టీలకు అతీతంగా రైతుల సంక్షేమం కోసం కలిసి రావాలని తెలిపారు. చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని రైతులకు ఎలాంటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లాలోని కొన్ని ప్రాంతాలలో పంట ఆలస్యంగా వస్తుందని ఆయా ప్రాంతాల రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలిపారు. ప్రజా సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని ఇందిరమ్మ ఇండ్లు 500 రూపాయల సన్న రకం వడ్ల బోనస్ గృహ జ్యోతి ఇతర పథకాల ఫలాలను అర్హులైన లబ్ధిదారులకు అందించే విధంగా కృషి చేస్తున్నామని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 51 వేల మెట్రిక్ టన్నుల దాన్యం కొనుగోలు లక్ష్యం కాగా ఇప్పటి వరకు 36 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని పెద్దపల్లి కరీంనగర్ లలో హమాలీలతో కలిపి 2



గోదాములను ఇచ్చారని అకాల వర్షాల నేపథ్యంలో రైతులకు నష్టం కలగకుండా ధాన్యం నిల్వ చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని జైపూర్ మండలంలో గల సుముఖ గోదాములో 35 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం నిల్వ చేసే అవకాశం ఉందని 50 మంది హమాలీలు పనిచేస్తున్నారని రైస్ మిల్లులు గోదాముల వద్ద ధాన్యం ప్రక్రియ వేగంగా జరిగేలా కృషి చేస్తున్నామని ఇప్పటి వరకు 62 శాతం ట్యాబ్ ఎంట్రీ జరిగిందని సంబంధిత రైతుల ఖాతాలలో 48 గంటలలో నగదు జమ చేయడం జరుగుతుందని 3 రోజులలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నామని మొక్కజొన్న పంట కొనుగోలు లక్ష్యం 8 వేల 700 మెట్రిక్ టన్నులు కాగా ఇంకా 3 వేల మెట్రిక్ టన్నుల పంట కొనుగోలు చేయవలసి ఉందని 60 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం రావలసి ఉందని గత సంవత్సరం జూన్ 6వ తేదీన ధాన్యం ప్రక్రియ పూర్తి కాగా ఈసారి మరింత ముందుగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ మండల తహసిల్దార్ తో కలిసి జైపూర్ మండలం టేకుమట్ల లోని కొనుగోలు కేంద్రం బాలాజీ గోదాము షెట్ పల్లి లోని ధాన్యం కొనుగోలు కేంద్రం ఇందారం లోని వరలక్ష్మి రైస్ మిల్ సుముఖ గోదాములను సందర్శించి ధాన్యం కొనుగోలు నిల్వ రవాణా ప్రక్రియలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.

# కిశోర బాలికలు సైకిల్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి : దున్నా శ్రీనివాస్.

**నడిగూడెం నీలగిరి వార్త ప్రతినిధి :**

తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కిషోర బాలికలకు నేర్పించే సైకిల్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ కోరారు. బుధవారం నడిగూడెం మండల కేంద్రంలోని కొల్లు పాపయ్య చౌదరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కిశోర బాలికలకు సైకిల్ నేర్పించే శిక్షణ కార్యక్రమంను ఎంపీడీవో మల్సూర్ నాయక్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా వారం రోజుల పాటు నిర్వహించే మహిళ వారోత్సవాలను పురస్కరించుకొని 15 సంవత్సరాల వయస్సు నుండి 18 సంవత్సరాల వయస్సు వరకు గల కిషోర బాలికలకు సైకిల్ నేర్పించే శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మండలానికి మంజూరైన 5 సైకిళ్లతో మండలంలోని కిశోర బాలికలు వేసవి శిక్షణ శిబిరంలో సైకిల్ నేర్చుకునేందుకు ఇచ్చే శిక్షణను మండల వ్యాప్తంగా కిషోర్ బాలికలు ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎలుగూరి నాగరాజు,ఏపీఎం దుర్గాప్రసాద్,వార్డు సభ్యులు గుండు మహేందర్ ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండు శ్రీనివాస్,పందిరి వెంకటరెడ్డి,కాసాని శివ కృష్ణ , ఏలుగూరి ఉపేందర్, అకౌంటెంట్ జ్యోతి,సి సి శ్రీనివాస్, మహిళా సమాఖ్య కోశాధికారి రేఖా లత,వివోలు లావణ్య, ఉమారాణి,విబికేలు లాల్ మహమ్మద్, శ్రీనివాస్, వెంకన్న, మహిళా సంఘ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.






# రైతుల గోస పట్టించుకోని రాష్ట్ర ప్రభుత్వం



## -వరి ధాన్యం కొనుగోళ్లపై మొద్దు నిద్ర

## -ప్రశ్నించిన రైతులపై అక్రమ కేసులా..?

## -రైతు గోస బీజేపీ భరోసా పర్యటనలో బిజెఎల్పి నేత మహేశ్వర్ రెడ్డి, ఎంపీలు ఈటల రాజేందర్, రఘునందన్ రావు

**మంథని ప్రతినిధి, నీలగిరి వార్త,, మే 27 :**

రాష్ట్ర ప్రభుత్వం రైతుల గోస పట్టించుకోవడం లేదని,వరి ధాన్యం కొనుగోళ్లపై మొద్దు నిద్ర పోతుందని భారతీయ జనతా పార్టీ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం మంథని మండలం గుంజపడుగు గ్రామంలోని వడ్ల కొనుగోలు కేంద్రాన్ని బిజెపి శాసనసభ పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి, పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, రఘునందన్ రావులు సందర్శించారు. అక్కడి రైతులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకుంటున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరి, మొక్కజొన్న, శనిగలు, కందుల కొనుగోళ్లను రాష్ట్ర ప్రభుత్వం గాలికి వదిలేసిందని ఆరోపించారు. బీజేపీ చేపట్టిన "రైతు గోస-బీజేపీ భరోసా" కార్యక్రమం ద్వారా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వానికి కనువిప్పు కలగాలని వారు ఆకాంక్షించారు. రాష్ట్రంలో ఇప్పటికే 80 శాతం ధాన్యం కొనుగోలు పూర్తయిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించినప్పటికీ, క్షేత్రస్థాయిలో పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయని వారు



తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా కొనుగోలు కేంద్రాల్లో లక్షలాది క్వింటాళ్ల ధాన్యం ఇప్పటికీ కుప్పలుగా పేరుకుపోయి ఉందని వారు ఆరోపించారు. మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు సొంత నియోజకవర్గంలోని కొనుగోలు కేంద్రాల్లో కూడా ఇదే పరిస్థితి ఉందన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని కోరుతూ ఆందోళన చేపట్టిన రైతులపై కాటారం ప్రాంతంలో అక్రమ కేసులు నమోదు నమోదు చేయడం దురదృష్టకరమన్నారు. కొనుగోలు కేంద్రాల్లో సేకరించిన ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించేందుకు అవసరమైన లారీల కొరత తీవ్రంగా ఉందని వారు తెలిపారు. దీంతో ధాన్యం నిల్వలు కుప్పలు తిప్పలుగా పెరిగిపోతున్నాయని ఈ దుస్థితి వల్ల రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ధాన్యం కొనుగోలు, రవాణా ప్రక్రియలను వేగవంతం చేసి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఎమ్మెల్యేలు కాటిపల్లి వెంకటరమణారెడ్డి, పైడి రాకేష్ రెడ్డి, రామారావు పాటిల్, సూర్య నారాయణ, ఎమ్మెల్సీ అంజిరెడ్డి , బిజెపి మంథని నియోజకవర్గ ఇన్చార్జ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చంద్రుపట్ల సునీల్ రెడ్డి, పెద్దపెల్లి బిజెపి జిల్లా అధ్యక్షుడు కర్రి సంజీవరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చల్ల నారాయణ రెడ్డి,స్టేట్ కౌన్సిల్ మెంబర్ కొండపాక సత్య ప్రకాష్, బిజెపి మహిళా నాయకురాలు బొడిగె శోభక్క, చందుపట్ల కీర్తి రెడ్డి,కందుల సంధ్యా రాణి, జిల్లా ప్రధాన కార్యదర్శి కోమల అశోక్, జిల్లా ఉపాధ్యక్షులు మచ్చ గిరి రాము, జిల్లా కార్యదర్శి గట్టయ్య , జిల్లా కౌన్సిల్ సభ్యులు పోగోజుశ్రీనివాస్, మండల అధ్యక్షులు వీరబోయిన రాజేందర్, పట్టణ అధ్యక్షుడు సబ్బాని సంతోష్, మండల అధ్యక్షులు మారం శ్రీనివాస్,నాయకులు రాపర్తి సంతోష్, కొండ లక్ష్మణ్,కొయ్యడ సతీష్, చిలువేరి సతీష్, నాంపల్లి రమేష్, నారమల్ల కృష్ణ, ఆఇంటి మల్లేష్, తదితరులు పాల్గొన్నారు

# ఈ నెల 29న రాష్ట్ర గవర్నర్ జిల్లా పర్యటన జిల్లా కలెక్టర్ కె.హరిత వెల్లడి

**నీలగిరి వార్త,ఆసిఫాబాద్ 27మే 2026**

ఈనెల 29వ తేదీన రాష్ట్ర గవర్నర్ కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో పర్యటించనున్నట్లు జిల్లా కలెక్టర్ కె.హరిత ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10:35 గంటలకు సమీకృత జిల్లా కలెక్టరేట్‌కు చేరుకుని 11:00 గంటలకు జిల్లా అధికారులతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలుపై సమీక్ష నిర్వహిస్తారని పేర్కొన్నారు. మధ్యాహ్నం 3:00 గంటలకు రెబ్బెన మండలం రౌట సంకెపల్లి గ్రామానికి చేరుకుని 'జల్ జంగల్ జమీన్ స్ఫూర్తి గ్రామోత్సవం 2026' కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. గవర్నర్ పర్యటన సందర్భంగా భద్రతా ఏర్పాట్లు, రవాణా, వైద్య సేవలను పకడ్బందీగా చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. పోలీస్, రెవెన్యూ, వైద్య ఆరోగ్య, రవాణా శాఖల అధికారులు సమన్వయంతో వ్యవహరించి పర్యటనలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.



# నూతన డీజీపీ సీవీ ఆనంద్‌ను కలిసిన జిల్లా గ్రంథాలయ చైర్మన్

**నీలగిరి వార్త, ఆసిఫాబాద్ 27మే 2026**

తెలంగాణ రాష్ట్ర నూతన డీజీపీ సీవీ ఆనంద్‌ను కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కామ్డే అనిల్ కుమార్ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. హైదరాబాద్‌లోని డీజీపీ కార్యాలయంలో జరిగిన ఈ భేటీలో సీవీ ఆనంద్‌కు పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లాలో గ్రంథాలయాల అభివృద్ధి, యువతకు ఉపయోగపడేలా పోటీ పరీక్షల మెటీరియల్స్ అందు బాటులో ఉంచడం వంటి పలు అంశాలపై వారి మధ్య సానుకూల చర్చ జరిగింది. గ్రంథాలయాల ద్వారా యువతకు మరిన్ని సేవలు అందించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అభిప్రాయాలు పంచుకున్నారు.

# ముఖ్యమంత్రి జిల్లా పర్యటన ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ కె.హరిత ఆదేశం

**నీలగిరి వార్త, ఆసిఫాబాద్ 27మే 2026**

రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లాలో పర్యటించనున్నందున అవసరమైన ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అధికారులను ఆదేశించారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా ఎస్.పి. నితికా పంత్, అదనపు కలెక్టర్లు యువరాజ్ మర్మాట్, డేవిడ్, కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, డీఆర్ఓ దాసరి వేణు, ఆసిఫాబాద్ ఆర్డీఓ లోకేశ్వర్ రావు, డీఎస్పీ అశోక్‌తో కలిసి సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. జూన్ 1న కెరమెరి మండలం కొటారి గ్రామంలో ఇందిరమ్మ నివాస గృహాల ప్రారంభోత్సవం, లబ్ధిదారులతో భోజనం, ముఖాముఖి కార్యక్రమం ఉన్నందున హెలిప్యాడ్ వద్ద స్వాగతం, షామియానా, పైలాన్ ప్రారంభం, ప్రముఖుల పార్కింగ్, గ్రామ పారిశుద్ధ్యం, తాగునీరు, నిరంతర విద్యుత్ సరఫరాబహిరంగ సభ ఉన్నందున ప్రజలకు తాగునీరు, పారిశుద్ధ్యం, హెలిప్యాడ్ వద్ద భారీకేడింగ్, వైద్య బృందాలు, అంబులెన్స్ అందుబాటులో ఉంచాలన్నారు. కొటారి గ్రామం నుంచి సభకు ముఖ్యమంత్రి రోడ్డు మార్గాన వస్తున్నందున అవసరమైన ఏర్పాట్లు చేయాలని, ప్రముఖుల గ్యాలరీ, వీడియో గ్యాలరీ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అంతకుముందు ఈ నెల 29న



రెబ్బెన మండలం రౌట సంకెపల్లిలో తెలంగాణ గవర్నర్ పర్యటించనున్నారని, కలెక్టరేట్‌లో కేంద్ర, రాష్ట్ర పథకాలపై సమీక్ష నిర్వహిస్తారని తెలిపారు. హెలిప్యాడ్ వద్ద అంబులెన్స్ కాన్వాయ్, పోలీసు గౌరవ వందనం ఏర్పాట్లు చేయాలని సూచించారు .సమావేశంలో పోలీస్, రెవెన్యూ, విద్య, వైద్య, విద్యుత్, పంచాయతీరాజ్, ఇంజనీరింగ్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కలిసి పనిచేస్తేనే అభివృద్ధి సాధ్యం

## డిపాజిట్ డబ్బులు వెంటనే చెల్లించాలి... లేనిచో మాకు ఆత్మ హత్యే...

నీలగిరి వార్త.. మంచిర్యాల :

సహారా ఇండియా లో మేము కట్టిన డిపాజిట్లను వెంటనే చెల్లించాలి లేనిచో మాకు ఆత్మ హత్యలే శరణ్యం అని బాధితుల ఆందోళన చెందుతున్నారు.సహారా ఇండియా లో మేము చేసిన ఫిక్స్ డిపాజిట్లకు కాల పరిమితి దాటి పోయి 4-5 సంవత్సరాలు కావస్తున్నా సహారా ఇండియా యాజమాన్యం మా డబ్బులు చెల్లించకపోవడం పట్ల ఈరోజు మంచిర్యాల జిల్లా కేంద్రంలో బాధితులు ఆందోళన వ్యక్తం చేశారు. దేశ వ్యాప్తంగా 13 కోట్ల మంది సహారా బాధితులు ఉన్నారని వీరికి 1,40,000 వేల కోట్ల రూపాయల సహారా యాజమాన్యం చెల్లించాలని కానీ ఇప్పటివరకు సహారా బాధితులకు 5,000 వేల కోట్ల రూపాయలను మాత్రమే వారి డిపోసుట్లు చెల్లించారని మిగతా సహారా బాధితులందరికీ వారు కట్టిన పాలసీ లు మెచ్యూరిటీ పూర్తయిన వారికి కేంద్రంలోని బిజెపి ఎన్ డి ఏ ప్రభుత్వం వెంటనే స్పందించి ఢిల్లీ లో ఉన్న సెబీ సంస్థ తోటి సంప్రదించి సహారా డిపాజిట్ దారులకు డబ్బులు చెల్లించె విధంగా కృషి చేయాలని బిజెపి ప్రభుత్వాన్ని ఈ సమావేశంలో విజ్ఞప్తి చేసిశీది. సహారా ఇండియా బాధితుల సమస్యను వెంటనే పరిష్కారానికి కృషి చేయాలని సహారా బాధితులు తెలిపారు. ఈ సమావేశం లో సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం తెలంగాణ ఉద్యమ కారుల ఐక్య వేదిక అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య సహారా బాధితులు పులి కృష్ణ మురహరి రమేష్ గంగయ్య రాజన్న చారి తదితరులు పాల్గొన్నారు.




## బూరుగు పల్లిలో అకాల వర్షంతో తడిసిన ధాన్యం

### సర్పంచ్ ఫోన్ కాల్ తో స్పందించిన ఎమ్మార్వో

చొప్పదండి ని.వ గంగాధర మండలం మే 27,నీలగిరి వార్త,

కష్టపడి పండించిన వరి ధాన్యం త్వరగతిన కోనుగోలు చేయకపోవడంతో కొనుగోలు కేంద్రాల వద్ద కుప్పలు పోసుకొని కాపలా కాస్తున్న రైతులకు మూలిగె నక్కపై తాటిపండు పడ్డట్టు అకాల వర్షం పడి ధాన్యం తడిసి పోయింది. కరీంనగర్ జిల్లా గంగాధర మండలం బూరుగుపల్లి గ్రామంలో మంగళవారం రాత్రి కురిసిన గాలితో కూడిన అకాల వర్షానికి కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు కుప్పలు పోసుకొని కంటికి రెప్పలా కాపాడుతున్న వరి ధాన్యం తడిసి పోయింది. వెంటనే బుధవారం ఉదయమే హుటాహుటిన ధాన్యం కొనుగోలు కేంద్రం వద్దకు సర్పంచ్ దూలం కళ్యాణ్ కుమార్ గౌడ్ వచ్చి అక్కడ పరిస్థితి చూసి వెంటనే ఫోన్ ద్వారా గంగాధర ఎమ్మార్వో మేడం కు విషయం తెలియజేయడంతో వెంటనే స్పందించిన ఎమ్మార్వో మేడం కొనుగోలు కేంద్రం వద్దకు వచ్చి తడిసిన ధాన్యం పరిశీలించి రైతులకు ధైర్యం చెప్పారు. వెంటనె మిల్లర్లతో మాట్లాడి దిగులు పడద్దని రైతులకు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ దూలం కళ్యాణ్ కుమార్ గౌడ్ ఎమ్మర్వో మేడం కు కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా పెద్ద గాలి వానకు రొడ్లపై పడ్డ చెత్తచెదారం విరిసిన చెట్ల కొమ్మలు తొలగింపచేసిన సర్పంచ్ ను గ్రామ ప్రజలు అభినందిస్తున్నారు.



## రాజరాజేశ్వర కౌలు భూములకు టెండర్.

కమాన్ పూర్ రామగిరినీలగిరి వార్త, మే 27.



రామగిరి మండలం సుందిళ్ల గ్రామంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఇనాం భూములకు కౌలు టెండర్లను ఆహ్వానించడం జరుగు తుందని ఆలయ చైర్మన్ కోరుకొప్పుల సత్యనారాయణ గౌడ్ ఆలయ ఈవో కుండపర్తి రాజ్ కుమార్ తెలిపారు. ఎందుకు గాను సీల్ డిటెండర్లు వేయడం జరుగుతుందని రాజ రాజేశ్వర స్వామి దేవస్థానానికి చెందిన సుందిళ్ల గ్రామ పరిధిలోగల ఈ టెండర్లు 28వ తేదీ అనగా గురువారం రోజున మధ్యాహ్నం 12 గంటలకు ఆలయ ప్రాంగణంలో నిర్వహించడం జరుగుతుందని తెలి పారు. ఆసక్తిగల రైతులు ముందుగా నిర్ణయించిన ధరావత్తు చెల్లించి టెండర్ మరియు వేలంలో పాల్గొన వచ్చు అని ఇందులో సర్వే నంబరు 549 విస్తీర్ణం రెండెకరాల 23 గుంటలు, ధరావత్తు 5000 రూపాయలు, సర్వే నెంబర్ 63 విస్తీర్ణం 19 గుంటలు ధరావత్ 5వేల రూపాయలు చెల్లించి పాల్గొనాలని కోరారు. మరిన్ని వివరాలకు 9010005788 సెల్ నెంబర్ కు సంప్రదించాలని కోరారు.





-దీనికి నిదర్శనమే చొప్పదండి నియోజకవర్గం
-అతి త్వరలోనే కరీంనగర్ జగిత్యాల హైవే విస్తరణ పనులకు శ్రీకారం చుట్టబోతున్నా
-7 ఏళ్లలో కరీంనగర్ పార్లమెంట్ కు రూ.20 వేల కోట్లు తెచ్చిన
-రోడ్ల నిర్మాణానికే రూ.6 వేల కోట్లకుపైగా వెచ్చించిన
-రవాణా సౌకర్యాలు బాగుంటేనే అభివృద్ధి సాధ్యం
-కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

కరీంనగర్ ప్రత్యేక ప్రతినిధి( చొప్పదండి)

నీలగిరి వార్త,, మే 27:

కలిసి పనిచేస్తే అభివృద్ధి ఏ విధంగా సాధ్యమో చొప్పదండి నియోజకవర్గమే ఒక నిదర్శనమని, రాజకీయాలను పక్కనపెట్టి నమ్మి ఓట్లేసిన ప్రజల కోసం కలిసి పనిచేయడంవల్ల చొప్పదండికి పెద్ద ఎత్తున నిధులు వస్తున్నాయని అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. అందులో భాగంగానే రూ.50 కోట్లతో ఆర్నకొండ మల్యాల డబుల్ రోడ్డు విస్తరణ పనులను ప్రారంభించుకోగలగుతున్నాం"అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. బుధవారం చొప్పదండి మండలం ఆర్నకొండ లోకేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పర్యటించారు. ఆర్నకొండ నుండి మల్యాల వరకు 35 కి.మీల మేరకు డబుల్ రోడ్డు విస్తరణ పనులను ఆయన ప్రారంభించారు. స్థానిక ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షులు మేడిపల్లి సత్యం, కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, సుడా ఛైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి తదితరులతో కలిసి కేంద్ర మంత్రి ఈ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ చొప్పదండి మండలం అర్నకొండ గ్రామం నుండి గోపాల్ రావు మీదుగా మల్యాల వరకు మొత్తం 35 కి.మీల మేరకు సింగిల్ రోడ్డును డబుల్ లేన్ రోడ్డుగా విస్తరించే పనులకు ఈరోజు శ్రీకారం చుట్టడం చాలా సంతోషంగా ఉందన్నారు. మొత్తం 50 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో ఈ రోడ్డును విస్తరించబోతున్నామని, కేంద్ర ప్రభుత్వానికి సంబంధించి సి ఆర్ ఐ ఎఫ్ నిధులతో ఈ పనులను చేపడుతున్నమన్నారు. ఈ రోడ్డు పనులు పూర్తయితే ఈ ప్రాంత ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని ఈ చుట్టుపక్కల ఉన్న మండలాల వ్యవసాయ ఉత్పత్తుల రవాణాకు ఎంతో ఉపయోగపడు తుందన్నారు. అట్లాగే పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల నుండి కొండగట్టు ఆలయానికి వచ్చే భక్తులకు ఈ రోడ్డు అత్యంత సమీప మార్గం కాబోతోంది. ఈ రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా పలు చోట్ల కల్వర్టులను కూడా నిర్మించబోతున్నామన్నారు. అట్లాగే ఒక చోట మైనర్ బిడ్జి విస్తరణ పనులను కూడా చేపడతామని ఏడాదిలోపు ఈ రోడ్డు విస్తరణ పనులను పూర్తి చేసి వచ్చే ఏడాది ఏప్రిల్ నెలాఖరు నాటికి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని గడువు విధించామన్నారు. ఈ మేరకు కాంట్రాక్టర్ తో ఒప్పందం అయిందన్నారు. మీకు తెలుసు... ఏ దేశమైనా, ఏ రాష్ట్రమైనా, ఏ జిల్లా, ఏ గ్రామమైనా బాగుపడాలంటే... రవాణా సౌకర్యాలు బాగుంటేనే సాధ్యమవుతుంది. అందుకే నేను ఎంపీగా ఎన్నికైనప్పటి నుండి ఇప్పటి వరకు అత్యధిక ప్రాధాన్యత రోడ్ల నిర్మాణానికే ఇచ్చానన్నారు. గ్రామీణ ఉపాధి హామీ, ప్రధానమంత్రి సడక్ యోజన, సి ఆర్ ఐ ఎఫ్ కార్యక్రమాల నిధులతోపాటు జాతీయ రహదారుల విస్తరణ కోసమే ఎక్కువ నిధులు తీసుకువచ్చానన్నారు. గత 7 ఏళ్లలో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం 20 వేల కోట్లకుపైగా కేంద్ర నిధులు తీసుకొస్తే, అందులో రోడ్ల నిర్మాణం కోసం 7 వేల కోట్ల రూపాయలకు పైగా నిధులు ఖర్చు చేసినం అని పేర్కొన్నారు. 2 వేల 147 కోట్లు నిధులతో కరీంనగర్-వరంగల్ నేషనల్ హైవే, 578 కోట్ల రూపాయలతో ఎల్కతుర్తి-సిద్దిపేట నేషనల్ హైవే పనులు చేపట్టి శరవేగంగా పూర్తి చేయిస్తున్నమని అన్నారు. కరీంనగర్, జగిత్యాల ప్రజల చిరకాల వాంఛ గా ఉన్న కరీంనగర్- జగిత్యాల రోడ్డు విస్తరణ పనుల విషయంలో రకరకాల కారణాలవల్ల కొంత జాప్యం జరిగింది. దాదాపు 2 వేల కోట్ల నిధులతో ఈ జాతీయ రహదారి పనులకు అతి త్వరలోనే శ్రీకారం చుట్టబోతున్నామన్నారు. సి ఆర్ ఐ ఎఫ్ నిధులను సైతం పెద్ద ఎత్తున కరీంనగర్ పార్ల మెంట్ కు తీసుకొచ్చిననని గతంలో తెలంగాణ మొత్తానికి 800 కోట్ల సీఐఆర్ఎఫ్ నిధులు మంజూరైతే... అందులో ఒక్క కరీంనగర్ పార్లమెంట్ కే 291 కోట్లు తీసుకొచ్చి 1341 కిలోమీటర్ల మేరకు కరీంనగర్ పార్ల మెంట్ నియోజకవర్గ పరిధిలో రోడ్లను నిర్మించడం జరిగిందని, ఇప్పటి వరకు దాదాపు 400 కోట్లకుపైగా సీఐఆర్ఎఫ్ నిధులు తీసుకొచ్చిన. అట్లాగే జాతీయ ఉపాధి హామీ పథకం కింద (వచ్చే జులై 1 నుండి వీబీజీ రామ్ జీ స్కీంగా పేరు మారబోతోంది) ఇప్పటి వరకు దాదాపు 700 కోట్ల రూపాయల నిధులను మన పార్లమెంట్ పరిధిలో ఖర్చు చేసినమన్నారు. గ్రామీణ సడక్ యోజన పథకం కింద దాదాపు 130 కోట్లు ఖర్చు చేసి రోడ్లు నిర్మించడం జరిగిందన్నారు. మళ్లీ చెబుతున్నా.... కరీంనగర్ పార్లమెంట్ అభివృద్ధి కోసం ఇంకా పెద్ద ఎత్తున నిధులు తీసుకొస్తా, గ్రామగ్రామాన, గల్లీగల్లీలో రోడ్లు వేయిస్తా. ప్రజల అభివృద్ధే నా లక్ష్యం. అందుకోసం రాజకీయాలకు అతీతంగా అందరిని కలుపుకుంటూ పార్లమెంట్ అభివృద్ధికి క్రుషి చేస్తా. కాంగ్రెస్, బీఆర్ఎస్ అనే వివక్ష లేకుండా ఓటేసిన ప్రజల ఆకాంక్ష మేరకు చేయి చేయి కలుపుదాం... కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గాన్ని దేశంలోనే మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు కలిసి రావాలని అన్ని పార్టీల ప్రజా ప్రతినిధులను, నాయకులను కోరుతున్నానని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు.

## 50 కోట్లతో ఆర్నకొండ మల్యాల డబుల్ రోడ్డు విస్తరణ పనులను ప్రారంభించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్

### చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పలువురు నేతల హాజరు

చొప్పదండి ని.వ మే 27నీలగిరి వార్త,


"కలిసి పనిచేస్తే అభివృద్ధి ఏ విధంగా సాధ్యమో చొప్పదండి నియోజకవర్గమే నిదర్శనం. రాజకీయాలను పక్కనపెట్టి నమ్మి ఓట్లేసిన ప్రజల కోసం కలిసి పనిచేయడంవల్ల చొప్పదండికి పెద్ద ఎత్తున నిధులు వస్తున్నాయి. అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయి. అందులో భాగంగానే రూ.50 కోట్లతో ఆర్నకొండ మల్యాల డబుల్ రోడ్డు విస్తరణ పనులను ప్రారంభించుకోగలగుతున్నాం"అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలం ఆర్నకొండ నుండి మల్యాల మండల కేంద్రం వరకు 35 కి.మీల మేరకు డబుల్ రోడ్డు విస్తరణ పనులను చొమ్మెల్యే బొడిగె శోభ,కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ కొలగాని శ్రీనివాస్, సుడా ఛైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి తదితరులతో కలిసి కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ బుధవారం పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియాతో బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ కలిసి పనిచేస్తే అభివృద్ధి ఏ విధంగా సాధ్యమో చొప్పదండి నియోజ కవర్గమే నిదర్శనమని అన్నారు. రాజకీ యాలను పక్కనపెట్టి నమ్మి ఓట్లేసిన ప్రజల కోసం కలిసి పనిచేయడంవల్ల చొప్పదండికి పెద్ద ఎత్తున నిధులు వస్తున్నాయని అభివృద్ధి చేస్తున్నామని అన్నారు.అందులో భాగంగా చొప్పదండి మండలం అర్నకొండ గ్రామం నుండి గోపాల్ రావు పేట మీదుగా మల్యాల మండల కేంద్రం వరకు మొత్తం 35 కి.మీల మేరకు సింగిల్ రోడ్డును డబుల్ లేన్ రోడ్డుగా విస్తరించే పనులకు శ్రీకారం చుట్టడం చాలా సంతోషంగా ఉందని మొత్తం 50 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో ఈ రోడ్డును విస్తరించబోతున్నామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వానికి సంబంధించి సి ఆర్ ఐ ఎఫ్ నిధులతోంత ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు.ఈ చుట్టుపక్కల ఉన్న మండలాల వ్యవసాయ ఉత్పత్తుల రవాణాకు ఎంతో ఉపయోగపడుతుందని అట్లాగే పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల నుండి కొండగట్టు ఆలయానికి వచ్చే భక్తులకు ఈ రోడ్డు అత్యంత సమీప మార్గం కాబోతోందని పేర్కొన్నారు.ఈ రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా పలు చోట్ల కల్వర్టులను కూడా నిర్మించబోతున్నామని తెలిపారు. అట్లాగే ఒక చోట మైనర్ బ్రిడ్జీ విస్తరణ పనులను కూడా చేపడతామని అన్నారు. ఏడాది లోపు ఈ రోడ్డు విస్తరణ పనులను పూర్తి చేసి వచ్చే ఏడాది ఏప్రిల్ నెలాఖరు నాటికి ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావాలని గడువు విధించామని తెలిపారు.ఈ మేరకు కాంట్రాక్టర్ తో ఒప్పందం ్ల నిర్మాణానికే ఇచ్చానని తెలిపారు. గ్రామీణ ఉపాధి హామీ, ప్రధానమంత్రి సడక్ యోజన, సి ఆర్ ఐ ఎఫ్ కార్యక్రమాల నిధులతోపాటు జాతీయ రహదారుల విస్తరణ కోసమే ఎక్కువ నిధులు తీసుకొచ్చానని గత 7 ఏళ్లలో కరీంనగర్ పార్లమెంట్ నియోజ కవర్గ అభివృద్ధి కోసం 20 వేల కోట్లకుపైగా కేంద్ర నిధులు తీసుకొస్తే, అందులో రోడ్ల నిర్మాణం కోసం 7 వేల కోట్ల రూపాయలకు పైగా నిధులు ఖర్చు చేసామని తెలిపారు.2 వేల 147 కోట్లు నిధులతో కరీంనగర్-వరంగల్ నేషనల్ హైవే, 578 కోట్ల రూపాయలతో ఎల్కతుర్తి-సిద్దిపేట నేషనల్ హైవే



పనులు చేపట్టి శరవేగంగా పూర్తి చేయిస్తున్నామని అన్నారు. కరీంనగర్, జగిత్యాల ప్రజల చిరకాల వాంఛగా ఉన్న కరీంనగర్- జగిత్యాల రోడ్డు విస్తరణ పనుల విషయంలో రకరకాల కారణాలవల్ల కొంత జాప్యం జరిగిందని దాదాపు 2 వేల కోట్ల నిధులతో ఈ జాతీయ రహదారి పనులకు అతి త్వరలోనే శ్రీకారం చుట్టబోతున్నామని తెలిపారు.సి ఆర్ ఐ ఎఫ్ నిధులను సైతం పెద్ద ఎత్తున కరీంనగర్ పార్లమెంట్ కు తీసుకొచ్చానని అన్నారు. గతంలో తెలంగాణ మొత్తానికి 800 కోట్ల సీఐఆర్ఎఫ్ నిధులు మంజూరైతే... అందులో ఒక్క కరీంనగర్ పార్లమెంట్ కే 291 కోట్లు తీసుకొచ్చి 1341 కిలోమీటర్ల మేరకు కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో రోడ్లను నిర్మించామని ఇప్పటి వరకు దాదాపు 400 కోట్లకుపైగా సీఐఆర్ఎఫ్ నిధులు తీసుకొచ్చానని అన్నారు.అట్లాగే జాతీయ ఉపాధి హామీ పథకం కింద (వచ్చే జులై 1 నుండి వీబీజీ రామ్ జీ స్కీంగా పేరు మారబోతోంది) ఇప్పటి వరకు దాదాపు 700 కోట్ల రూపాయల నిధులను మన పార్లమెంట్ పరిధిలో ఖర్చు చేసినం. గ్రామీణ సడక్ యోజన పథకం కింద దాదాపు 130 కోట్లు ఖర్చు చేసి రోడ్లు నిర్మించామని తెలిపారు. కరీంనగర్ పార్లమెంట్ అభివృద్ధి కోసం ఇంకా పెద్ద ఎత్తున నిధులు తీసుకొస్తానని గ్రామగ్రామాన, గల్లీగల్లీలో రోడ్లు వేయిస్తానని ప్రజల అభివృద్ధే నా లక్ష్యమని అందుకోసం రాజకీయాలకు అతీతంగా అందరిని కలుపుకుంటూ పార్లమెంట్ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.కాంగ్రెస్, బీఆర్ఎస్ అనే వివక్ష లేకుండా ఓటేసిన ప్రజల ఆకాంక్ష మేరకు చేయి చేయి కలుపుదామని తెలిపారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గాన్ని దేశంలోనే మోడల్ నియోజ కవర్గంగా తీర్చిదిద్దుదామని కలిసి రావాలని అన్ని పార్టీల ప్రజా ప్రతిని ధులను, నాయకులను కోరుతున్నానని తెలిపారు.ఈ కార్యక్రమంలో చొప్పదండి నియోజకవర్గంలోని బీజేపీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# తాళ్లపూడిలో ఘనంగా వర్చువల్ మహానాడు వేడుకలు





## రెండు క్లస్టర్లలో రెపరెపలాడిన పసుపు జెండా

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

తాళ్లపూడి తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ఢిల్లీ పీఠంపై వినిపించిన మహానాయకుడు స్వర్గీయ నందమూరి తారకరామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ మాత్రమే నిజమైన ప్రజా సంక్షేమ పార్టీ అని టీడీపీ నాయకులు స్పష్టం చేశారు. తాళ్లపూడి మండలంలో 'మహానాడు' వేడుకలు వర్చువల్ విధానంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. మండల పార్టీ అధ్యక్షుడు లిసిద్దా దుర్గ ప్రసాద్లి ఆధ్వర్యంలో మండలంలోని రెండు క్లస్టర్లలో ఈ కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు. క్లస్టర్-1:లి ఇంచార్జి కూచిపూడి గణపతి ఆధ్వర్యంలో తాళ్లపూడిలోని 'సాయితేజ థియేటర్' వేదికగా.. క్లస్టర్-2:లిలి ఇంచార్జి గెడ్డం జగన్ ఆధ్వర్యంలో బల్లిపాడులోని 'కాకర్ల కల్యాణ మండపం' వేదికగా వర్చువల్ మహానాడుకు కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. ఈ కార్యక్రమానికి కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు నియోజవర్గ ఇన్చార్జ్ శివప్రసాద్ దిసభ్య కమిటీ సభ్యులు కంటమణి రామకృష్ణ జొన్నలగడ్డ సుబ్బారావు చౌదరి హాజరయ్యారు. పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి ముందుగా తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించి నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు.

కార్యకర్తలకు మహానాడు ఒక పెద్ద పండుగ: కాకర్ల సత్యేంద్రలిలిఈ సందర్భంగా యువగళం నాయకుడు లికాకర్ల సత్యేంద్రలి మాట్లాడుతూ.. "ప్రతి టీడీపీ కార్యకర్తకు మహానాడు అనేది సంక్రాంతి, దసరా, దీపావళి లాంటి పెద్ద పండుగ. పార్టీ కుటుంబ సభ్యులంతా తమ పనులను పక్కనబెట్టి ఈ వేడుకల్లో పాల్గొని సంతోషాన్ని పంచుకుంటున్నారు" అని పేర్కొన్నారు. ముఖ్య నాయకుల ప్రసంగాలు: లికైగాల శ్రీను (సీనియర్ నాయకుడు): అన్న ఎన్టీఆర్ స్థాపించిన పార్టీని, విజన్ ఉన్న నాయకుడు నారా చంద్రబాబు నాయుడు మరింత ముందుకు తీసుకెళ్తూ అద్భుతమైన సంక్షేమ పాలనను అందిస్తున్నారని కొనియాడారు. లి లిరేకపల్లి మంగామణి (ఏఎంసీ వైస్ చైర్మన్):లి మహిళలకు రాజకీయాల్లో సముచిత స్థానం కల్పించిన ఘనత టీడీపీదేనని, అటువంటి పార్టీని ప్రతి ఒక్కరూ కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. లి లిబోడపాటి గంగరాజు:లి రాష్ట్ర భవిష్యత్తు కోసం చంద్రబాబు నాయుడి విజన్ను, పార్టీని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు. తాళ్లపూడి మండల అధ్యక్షుడు సిద్దా దుర్గ ప్రసాద్, రేకపల్లి మంగమణి, కాకర్ల సత్యేంద్ర, కైగాల శ్రీను తదితరులు పాల్గొన్నారు. అలాగే తాళ్లపూడిలో జరిగిన కార్యక్రమంలో యువ నాయకుడు అల్లూరి విక్రమాదిత్య, సీనియర్ నాయకులు కోటారు వెంకట్రావు, నామన పరమేశ్వరరావు, ఉడతా వీరేంద్ర, పైడిమెట్ట ఎత్తిపోతల పథకం అధ్యక్షుడు ముళ్ళపూడి రామచంద్రం, సింహాద్రి జనార్దన్, కృష్ణమోహన్, అన్నంరెడ్డి సత్తిబాబు, మద్దుకూరి శంకరం, చలపాటి ప్రకాష్ సహా భారీ సంఖ్యలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు మహిళలు పాల్గొని సందడి చేశారు. పాల్గొన్న. పాల్గొన్న నాయకులు కార్యకర్తలకు విందు ఏర్పాటు చేశారు.

## బూత్ కన్వీనర్ కోడి గంగారావుని పరామర్శించిన తలారి

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

తాళ్లపూడి పెద్దేవం గ్రామ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బూత్ కన్వీనర్ కోడి గంగారావు ఇటీవల బైక్ పైనుంచి జారిపడి రాజమండ్రి చక్రధర్ హాస్పిటల్ లో చేతికి సర్జరీ చేయించుకుని ఉద్యమం గ్రామంలో తన ఇంటి వద్ద వైద్య సేవలు అందుకుంటున్న నేపథ్యం లో కొవ్వూరు నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీ తలారి వెంకటరావు పరామర్శిం చి . ధైర్యం చెప్పి అండగా ఉంటామని తెలియజేశారు ఆయన తో పాటువైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి మరియు రాజానగరం నియోజవర్గ పరిశీలకులు తోట రామకృష్ణ, పెద్దేవం మాజీ సర్పంచ్ తిరిగిపల్లి వెంకటరావు, తాళ్లపూడి ఎంపీపీ జొన్నకూటి పోసిరాజు, కొవ్వూరు నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షులు కవల నాగేశ్వరావు, నల్లాకుల వేణుగోపాలకృష్ణ, చముకూరి సత్యనారాయణ, ఇంటి వెంకటేశ్వరావు తదితరులు ఉన్నారు



## కాకర్ల సత్యేంద్ర ఆధ్వర్యంలో బల్లిపాడు మహానాడు లో విందు భోజనాలు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి రాష్ట్ర వ్యాప్తం గా టీడీపీ చేపట్టిన వర్చువల్ మహానాడు ఏ ప్రాంతనికి ఆ ప్రాంతం లో క్లస్టర్ వారి జరువుకునే విధం గా ఏర్పాటు చేసిన సందర్భం లో హాజరయ్యే టీడీపీ నాయకులుకార్యకర్తలకు అభిమానులకు మంచి విందు భోజనం కూడా ఏర్పాటు చేశారు. తాళ్లపూడి మండలం లోని క్లస్టర్ .2 లో భాద్యత తీసుకున్న యువగళం నాయకులు కాకర్ల సత్యేంద్ర అద్వర్యం లో 16 రకాల తో విందు భోజనం ఏర్పటు చేసారు. విందు భోజనం ఆరగిన్చిన తెలుగు తమ్ముళ్లు ఆహా ఓహో అంటూ లొట్ట లేసుకుంటూ ఆనందం వ్యక్తం చేశారు. వచ్చిన టీడీపీ అభిమానులు కు మంచి భోజనమే సాయంత్రం స్నాక్స్ టి ఏర్పాటు చేశామని యువనాయకుడు కాకర్ల సత్యేంద్ర పేర్కొన్నారు.





# తెలంగాణలో ఫీజు రీఎంబర్స్మెంట్ విడుదల చేయాలి.

**కమాన్ పూంనీలగిరి వార్త, మే 27.**

లితెలంగాణలో 9,000 కోట్లకు పైగా ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి అని అందే అభిలాష కోరారు. విద్యార్థుల భవిష్యత్తుతో కాంగ్రెస్ ప్రభుత్వం చెలగాటం ఆడుతోంది విద్యార్థి నాయకుడు అందె అభిలాష్ విశ్వకర్మ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం కాటారం మండల కేంద్రంలో నిర్వహించిన "రైతు గోస -- బీజేపీ భరోసా" కార్యక్రమానికి విచ్చేసిన బీజేపీ తెలంగాణ అసెంబ్లీ ఫ్లోర్ లీడర్, నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి కి, అలాగే బీజేపీ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మంథని నియోజకవర్గ బీజేపీ ఇంచార్జ్ చంద్రుపట్ల సునీల్ రెడ్డి కి తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిల సమస్యపై విద్యార్థుల తరఫున వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థి నాయకుడు అందె అభిలాష్ విశ్వకర్మ మాట్లాడుతూ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. "తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం సుమారు ?9,000 కోట్లకు పైగా ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు పెండింగ్లో ఉన్నాయి. ఇది కేవలం ఒక ఆర్థిక సమస్య కాదు... వేలాది మంది పేద మరియు మధ్యతరగతి విద్యార్థుల భవిష్యత్తును చీకట్లోకి నెట్టే అత్యంత ప్రమాదకర పరిస్థితి. ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర మానసిక మరియు ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థులు తమ తల్లిదండ్రుల కష్టార్జిత డబ్బుతో, అప్పులు చేసి, ఆశలతో చదువులు కొనసాగిస్తున్నారు. కానీ ప్రభుత్వం విడుదల చేయాల్సిన ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు సంవత్సరాలుగా పెండింగ్లో ఉండటంతో ప్రైవేట్ కాలేజీలు విద్యార్థులపై ఒత్తిడి పెంచుతున్నాయి. ఫీజులు చెల్లించలేదని సర్టిఫికెట్లు నిలిపివేయడం, హాల్ టికెట్లు ఇవ్వకపోవడం, పరీక్షలకు అనుమతించకపోవడం, కాన్వొకేషన్ కార్యక్రమాల్లో పాల్గొననివ్వకపోవడం వంటి అమానుష చర్యలకు పాల్పడుతున్నాయి. చదువులు పూర్తి చేసిన విద్యార్థులు ఉద్యోగాలకు అప్లై చేయాలన్నా సర్టిఫికెట్లు లేక ఇబ్బందులు పడుతున్నారు. కొంతమంది విద్యార్థులు ఉన్నత విద్య అవకాశాలు కోల్పోతున్నారు. విదేశాలకు వెళ్లాలనుకునే విద్యార్థులు కూడా ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల తమ కలలను వదులుకునే పరిస్థితి ఏర్పడింది. ప్రభుత్వం విద్యను హక్కుగా కాకుండా భారంగా చూస్తోంది. పేద విద్యార్థులకు అండగా ఉండాల్సిన ప్రభుత్వం వారిని అప్పుల బారిన పడేలా చేస్తోంది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికల సమయంలో విద్యార్థులకు ఎన్నో హామీలు ఇచ్చింది. కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యార్థుల సమస్యలను పూర్తిగా పక్కన పెట్టింది. రాష్ట్రంలో రైతులు, నిరుద్యోగులు, మహిళలు, విద్యార్థులు అందరూ ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వం మాత్రం ప్రచారాలతో కాలం గడుపుతోంది. ఫీజు రీయింబర్స్మెంట్ అనేది పేద విద్యార్థులకు జీవనాధారం లాంటిది. ఆ డబ్బులు సమయానికి విడుదల కాకపోతే వేలాది కుటుంబాలు ఆర్థికంగా కుప్పకూలే పరిస్థితి వస్తుంది. విద్యార్థులు చదువులు మధ్యలోనే మానేయాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. ఇది తెలంగాణ భవిష్యత్తుకు చాలా ప్రమాదకరం. ముఖ్యంగా కన్వీనర్ కోటా విద్యార్థులు అత్యంత దారుణ పరిస్థితులు ఎదుర్కొం టున్నారు. ప్రభుత్వమే ఫీజులు చెల్లి స్తామని చెప్పి ఇప్పుడు బకాయిలు పెండింగ్లో పెట్టడంతో కాలేజీలు విద్యార్థులను వేధిస్తున్నాయి. విద్యార్థుల తప్పు లేకపోయినా వారినే బాధ్యులుగా చూపిస్తూ అవమానిస్తున్నారు. ఇది పూర్తిగా అన్యాయం. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతోంది. పేద విద్యార్థుల కన్నీళ్లు, తల్లిదండ్రుల బాధలు ఈ ప్రభుత్వానికి కనిపించడం లేదు. రాష్ట్రంలో విద్యా వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. విద్యార్థుల భవిష్యత్తును కాపాడాల్సిన ప్రభుత్వం ఇప్పుడు వారిని రోడ్డున పడేసే పరిస్థితికి తీసుకెళ్తోంది. మేము ప్రభుత్వాన్ని స్పష్టంగా హెచ్చరిస్తున్నాం. వెంటనే పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలి. విద్యార్థుల సర్టిఫికెట్లు నిలిపివేయకుండా చర్యలు తీసుకోవాలి. కాన్వొకేషన్ కార్యక్రమాల్లో ప్రతి విద్యార్థికి పాల్గొనే అవకాశం కల్పించాలి. కాలేజీలు విద్యార్థులను వేధించకుండా ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలి. లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా భారీ విద్యార్థి ఉద్యమాలు చేపడతాం. ప్రతి యూనివర్సిటీ, ప్రతి కాలేజీలో విద్యార్థుల తరపున పోరాటం



జరుగుతుంది. విద్యార్థుల శక్తి ఏమిటో ఈ కాంగ్రెస్ ప్రభుత్వం త్వరలోనే చూస్తుంది. రాబోయే రోజుల్లో విద్యార్థులు తమ ఓటుతో సరైన సమాధానం చెబుతారు. అలాగే అసెంబ్లీ ఫ్లోర్ లీడర్గా శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి గారు ఈ అంశాన్ని అసెంబ్లీలో బలంగా ప్రస్తావించి విద్యార్థులకు న్యాయం చేయాలని కోరుతున్నాం. విద్యార్థుల సమస్యలపై బీజేపీ పార్టీ అండగా నిలవాలని విజ్ఞప్తి చేస్తున్నాం. విద్యార్థుల భవిష్యత్తు కోసం, పేద కుటుంబాల పిల్లల విద్య కోసం, సామాజిక న్యాయం కోసం మా పోరాటం ఆగదు. ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు పూర్తిగా విడుదల అయ్యే వరకు ఉద్యమం కొనసాగుతుంది" అని తీవ్ర స్థాయిలో ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. విద్యార్థుల హక్కుల కోసం మా పోరాటం కొనసాగుతుంది.

## తెలంగాణ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

**అన్ని శాఖలు సమన్వయంతో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి, జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా**

**కరీంనగర్ మే 27నీలగిరి వార్త,**

జూన్ 2న జరిగే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. కరీంనగర్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం నిర్వహించిన జిల్లా స్థాయి సమన్వయ సమావేశంలో ఆమె ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో జరిగే ప్రధాన వేడుకలకు ప్రోటోకాల్కు అనుగుణంగా కూర్చోవడానికి సౌకర్యాలు, తాగునీరు, విద్యుత్, భద్రత తదితర ఏర్పాట్లు పక్కాగా చేయాలని సూచించారు. ప్రజాప్రతినిధులు, క్షమ శాఖ, విద్యాశాఖ, వ్యవసాయ శాఖ, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖలు, ర్పాటు చేయాలని సూచించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని, మండలాలు, గ్రామ స్థాయిల్లో కూడా ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజాపాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా చేపట్టిన కార్యక్రమాల వివరాలతో పాటు ఆస్తులు, రుణాల పంపిణీ పత్రాలు, మహిళా సంఘాలకు బ్యాంకు అనుసంధాన పత్రాల పంపిణీ కార్యక్రమాలను కూడా నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డి. శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీవో మహేశ్వర్, డీసీపీ వెంకటరమణతో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఈగల నివారణకు ప్రత్యేక పారిశుద్ధ్య పనులు.

**కమాన్ పూర్ నీలగిరి వార్త, మే 27.**

రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలోని ప్రశాంత్ నగర్లో ఈగల బెడద తీవ్రంగా ఉండటంతో, ప్రజలకు కొంత ఉపశమనం కలిగించేందుకు గ్రామ సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి ఆధ్వర్యంలో బుధవారం ప్రత్యేక పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రశాంత్ నగర్లోని ప్రతి వీధి, ప్రతి ఇంటి పరిసర ప్రాంతాలను గ్రామపంచాయతీ సిబ్బందితో పరిశుభ్రం చేయించి, బ్లీచింగ్ పౌడర్ చల్లించడం జరిగింది. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం ఈగలు, దోమల బెడద వల్ల వ్యాపించే వైరల్ మరియు బ్యాక్టీరియా సంబంధిత వ్యాధుల నుండి ప్రజలను రక్షించడం. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా ప్రజలకు ఆరోగ్య పరిరక్షణలో కొంత ఉపశమనం కలుగుతుందని సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామితెలిపారు. గ్రామ ప్రజలు కూడా ఈ కార్యక్రమానికి సహకరించి తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని గ్రామపంచాయతీ అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో డా దేవేందర్, ఆశా వర్కర్ స్వప్న, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



# సామాజిక పెన్షన్ మంజూరుసమస్యలను సవరించండి..

**నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి ( సతీష్)**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న చేయూత (పెన్షన్) పథకంలో వృద్ధ దంపతుల్లో ఒకరు మరణించిన సందర్భంలో తక్షణ సహాయం అందించే విధానంలో సాంకేతిక మార్పులు చేయవలసిందిగా కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల బీజేపీ మాజీ అధ్యక్షులు, న్యాయవాది సుగుర్తి జగదీశ్వరాచారి రాష్ట్ర ప్రభుత్వానికి బుధవారం లెటర్ ద్వారా విన్నవించారు.

రాష్ట్రం లో అమలు చేస్తున్న వివిధ రకాలైన సామాజిక పెన్షన్ లకు సంబంధించి, వృద్ధులు, విధవులు, వికలాంగులు మరియు ఇతరులకు అందిస్తున్న పెన్షన్లలో జరుగుతున్న సాంకేతిక పొరపాటును ప్రభుత్వం దృష్టిలోకి తీసుకుని తగిన చర్యలు చేపట్టవలసిందిగా లెటర్ ద్వారా కోరుతున్నట్లు పేర్కొన్నారు.ముఖ్యంగా సహకార సంఘాలకు సంబంధించిన లబ్ధిదారులు ప్రతి నెలా తమ పెన్షన్ కోసం ఎదురు చూస్తున్నారు.ప్రధాన అంశం ఏమిటంటే, వృద్ధ దంపతుల్లో ఒకరు మరణించినప్పుడు, ఉదాహరణకు భర్త మరణించిన సందర్భంలో, భార్య అర్హత మేరకు తక్షణమే పెన్షన్ పొందే హక్కు కలిగి ఉంటుంది. ప్రస్తుతం భర్త ఓఏపీ (వృద్ధాప్య పెన్షన్) పొందుతున్నట్లయితే, ఎంపిడివో లాగిన్ ద్వారా "సేతుఅంటవతీ శీట ్రావఅంటశీఅ ాాజూఅశీఅ" ద్వారా విడో పెన్షన్ భార్యకు మంజూరు చేయబడుతోంది.అయితే వికలాంగుల పెన్షన్, టాడి టాపర్ పెన్షన్ మరియు ఇతర రకాల పెన్షన్లు (పురుషులు పొందుతున్న ఇతర పెన్షన్లు) ఎంపీడీఓ లాగిన్ ద్వారా బదిలీ కావడం లేదు. దీనివల్ల పెన్షన్ పొందే భర్త మరణించిన మహిళలకు ఏళ్ళు సంవత్సరాలు గడుస్తున్నా కూడా పెన్షన్ మంజూరు కావడం లేదు.కొత్త పెన్షన్లు మంజూరు అయ్యే వరకు, పాత పెన్షన్ బదిలీ విషయంలో తక్షణ చర్యలు తీసుకోవాలని అలాగే ప్రస్తుతం బదిలీ సదుపాయం కేవలం ఓఏపి పెన్షన్లకే పరిమితమై ఉండటంతో, ఇతర రకాల పెన్షన్లకు బదిలీ జరగడం లేదని లెటర్ లో పేర్కొన్నారు. ఈ విషయమై సంబంధిత అధికారులకు పలుమార్లు తెలియజేయబడింది.

కాబట్టి భర్త చనిపోయిన మహిళలకు మంజూరు చేయబడే అన్ని రకాల పెన్షన్ల బదిలీ అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వం గమనించి,అర్హులైన లబ్ధిదారులకు సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నట్లు లెటర్ లో పేర్కొన్నారు.



# బీజేవైఎం స్టేట్ వైస్ ప్రెసిడెంట్ గా నరెడ్ల ప్రవీణ్ రెడ్డి

**నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి ( సతీష్)**

భారతీయ జనతా పార్టీ యువజన విభాగం (బీజేవైఎం) రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నరెడ్ల ప్రవీణ్ రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు బీజేపీ రాష్ట్ర కార్యాలయం నియామకపు ఉత్తర్వుల ప్రకటన విడుదల చేసింది. బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమితులైన సందర్భంగా నరెడ్ల ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా అవకాశం కల్పించిన రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు ,కేంద్రమంత్రి బండి సంజయ్ ,జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణా రెడ్డి కి , తన నియమకానికి సహకరించిన జిల్లా రాష్ట్ర నాయకులందరికీ ధన్యవాదాలు తెలిపారు. బీజేవైఎం బలోపేతానికి కృషి చేస్తూ,రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న విద్యార్థి,నిరుద్యోగ వ్యతిరేక విధానాలను ఎండగడతూ యువత పక్షాన కొట్లాడుతానని,యువతకు బీజేవైఎం పరంగా అండగా ఉంటామన్నారు.నరెడ్ల ప్రవీణ్ రెడ్డిది స్వస్థలం కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మండలం చిన్నపాపయ్య పల్లె గ్రామం.గతంలో నరెడ్ల ప్రవీణ్ రెడ్డి ఏబీవీపీ 10 సంవత్సరాలు పూర్తి సమయకార్యకర్తగా,ఖమ్మం,వరంగల్,హైదరాబాద్ ల్లో, ఏబీవీపీ జాతీయ కార్యవర్గ సభ్యుడిగా పని చేసారు. బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా,భూపాలపల్లి జిల్లా ఇంచార్జ్ గా,మంచిర్యాల అసెంబ్లీ ఇంచార్జ్ గా,వరంగల్ పశ్చిమ ఇంచార్జ్ గా,కరీంనగర్ అసెంబ్లీ మెంబర్షిప్ సహ ఇంచార్జ్ గా,కరీంనగర్ జిల్లా గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్రోల్మెంట్ ఇంచార్జ్ గా పని చేసారు.



# ప్రజలకు అందుబాటులోకి ఉంటూ సమర్థవంతమైన సేవలు అందించాలి

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు పోలీస్ స్టేషన్ల పనితీరును మరింత మెరుగుపరిచే దిశగా బుధవారం రోజున వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ను జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈసందర్భంగా స్టేషన్ పరిధిలో నమోదైన కేసుల వివరాలు, పెండింగ్ కేసుల దర్యాప్తు పురోగతి, స్టేషన్ రికార్డుల నిర్వహణ, సిబ్బంది హాజరు వివరాలు,రౌడీషీటర్లు మరియు నేరస్తులపై నిఘా అంశాలను సమీక్షించారు.అలాగే స్టేషన్ పరిసరాల పరిశుభ్రత, ప్రజలకు అందిస్తున్న సేవలపై ఎస్పీ ప్రత్యేకంగా ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని, పోలీస్ స్టేషన్ పరిధిలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలన్నారు.అధికారులు,సిబ్బంది అందరూ విధులు సక్రమంగా నిర్వహించడం ద్వారానే శాంతిభద్రతలు అదుపులో ఉంటాయని సూచించారు.సిబ్బంది తమకు కేటాయించిన గ్రామాల పూర్తి సమాచారం దగ్గర ఉండాలని, పట్టణాల్లో,గ్రామాల్లో ఎలాంటి సంఘటనలు జరిగినా పై అధికారులకు తక్షణమే తెలియజేయాలని సూచించారు.రాత్రి వేళల్లో పెట్రోలింగ్ను మరింత ముమ్మరం చేసి చోరీలు, గంజాయి అక్రమ రవాణా, అసాంఘిక కార్యకలాపాలపై కఠిన నిఘా కొనసాగించాలని సూచించారు. ముఖ్యంగా యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.ఎస్పీ వెంట పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్,ఎస్.ఐ లు ప్రేమనదం, శ్రీనివాస్, ఎల్లగౌడ్, సిబ్బంది ఉన్నారు.





# వేములవాడలో ఐకేపీ, వీఓఏల సమ్మెకు బీఆర్ఎస్ నేత ఏనుగు మనోహర్ రెడ్డి సంఘీభావం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గ కేంద్రంలో గత తొమ్మిది రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న వేములవాడ అర్బన్, రూరల్ మండలాల ఐకేపీ, వీఓఏ (ఋూా)లకు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి గారు పూర్తి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన సమ్మె శిబిరాన్ని సందర్శించి వీఓఏల న్యాయమైన డిమాండ్లకు మద్దతు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం వెంటనే స్పందించి వీఓఏలకు నెలకు రూ. 20,000 వేతనం చెల్లించాలని, వారిని సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. వీటితో పాటు వీఓఏలకు ఉచిత బీమా సౌకర్యం, విధులకు అవసరమైన టాబ్ మరియు నెట్ సౌకర్యాలు కల్పించాలన్నారు. అర్హత కలిగిన వారికి సీసీలుగా (జజ) పదోన్నతులు కల్పించడంతో పాటు, జీవో 58ని తక్షణమే సవరించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.వీఓఏల ఆవేదనను ప్రభుత్వం ఆలకించి వారి సమస్యలను పరిష్కరించే వరకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. ఈ సంఘీభావ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గోస్కుల రవి, మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షులు ఏశ తిరుపతి, సర్పంచులు ఊరడి సునీత-రాజిరెడ్డి, ముత్త సంజన-మహేష్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గడ్డం హన్మాండ్లు, మాజీ సర్పంచ్ సుమన్, దేవరాజు, గోపు మధు, అనిల్ లతో పాటు పలువురు పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, ఐకేపీ, వీఓఏ సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## భక్తితోనే మానసిక ప్రశాంతత

## హిందూ ధర్మ పరిరక్షణకు ప్రభుత్వం ప్రాధాన్యం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

పెద్దమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి భూమిపూజ

ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత కలుగుతుందని, దైవచింతన మనిషిని సన్మార్గంలో నడిపిస్తుందని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. బుధవారం వేములవాడ రూరల్ మండలం ఫాజుల్నగర్ గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో, దేవాదాయ శాఖ మంజూరు చేసిన రూ.46 లక్షల నిధులతో చేపట్టనున్న పెద్దమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేళ్లుగా గ్రామస్తులు ఎదురుచూస్తున్న పెద్దమ్మ ఆలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టడం అభినందనీయమన్నారు. వేములవాడ నియోజకవర్గ పరిధిలో సుమారు 9 దేవాలయాల నిర్మాణానికి నిధులు మంజూరై టెండర్ల ప్రక్రియ పూర్తయిందని, పనులను నాణ్యతతో నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గత కాంగ్రెస్ హయాంలోనే ఆలయాల అభివృద్ధి జరిగిందని, ఇప్పుడు మళ్లీ అదే స్ఫూర్తితో ముందుకు సాగుతున్నామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హిందూ ధర్మ పరిరక్షణకు, ఆలయాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యతనిస్తున్నారని.. అందులో భాగంగానే వేములవాడ, సమ్మక్క సారక్క, బాసర, భద్రాచలం ఆలయాల అభివృద్ధికి, గోదావరి పుష్కరాలకు భారీగా నిధులు మంజూరు చేసినట్లు వివరించారు ఇచట కాంగ్రెస్ రూరల్ మండల అధ్యక్షుడు సోయినేని కరుణాకర్ సర్పంచ్ లు మండల కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మాదకద్రవ్యాల నియంత్రణపై కట్టుదిట్టమైన చర్యలు

**రోడ్డు ప్రమాదాల నివారణకు 'బ్లైండ్ స్పాట్స్'పై ప్రత్యేక దృష్టి పెట్టాలి**

**పాఠశాలలు,వసతి గృహాల పరిసరాలలో మాదకద్రవ్యాల విక్రయాలు జరగకుండా చర్యలు**

**మాదకద్రవ్యాలకు బానిసైన వారికి డి-అడిక్షన్ కేంద్రంలో చికిత్స**

**పోలీసు జాగిలాలతో ప్రత్యేక తనిఖీలు**

**జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు**

**నీలగిరి వార్త ములుగు ప్రతినిధి:**

మాదకద్రవ్యాల నియంత్రణపై కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని,రోడ్డు ప్రమాదాల నివారణకు 'బ్లైండ్ స్పాట్స్'పై ప్రత్యేక దృష్టి సారించాలని, పాఠశాలలు,వసతి గృహాల పరిసరాల్లో మాదకద్రవ్యాల విక్రయాలు జరగకుండా చర్యలు చేపట్టాలని,మాదకద్రవ్యాలకు బానిసైన వారికి డి-అడిక్షన్ కేంద్రంలో చికిత్స అందించాలని,పోలీసు జాగిలాలతో ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ాారం జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహుత్తు పదార్థాలు ,మాదకద్రవ్యాల నియంత్రణ,రోడ్డు భద్రత అంశాలపై సంబంధిత జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నిషేధిత ని అధికారులను ఆదేశించారు.పాఠశాలలు,కళాశాలలు,వసతి గృహాల పరిసపై ప్రత్యేక సద స్సులు ఏర్పాటు చేయాలని సూచించారు. మాదకద్రవ్యాలపై సమాచారం అందించేందుకు ప్రజలుకద్రవ్యాల విక్రయాలు, రవాణా,అనుమానాస్పద కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే ప్రభుత్వం ఏర్పాటు చేసిన డ్రగ్స్ ఇన్ఫర్మేషన్ టోల్ ఫ్రీ నెంబర్ 1908 కు సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని స్పష్టం చేశారు.మాదకద్రవ్యాలకు బానిసైన వ్యక్తులను గుర్తించి వారికి సరైన కౌన్సెలింగ్ అందించడంతో పాటు ములుగు ఏరియా ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన డి-అడిక్షన్ సెంటర్కు తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. కుటుంబ సభ్యులు కూడా బాధితులను పునరావాసం దిశగా ప్రోత్సహించాలని సూచించారు.రోడ్డు ప్రమాదాల నివారణకు అధికారులు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. జిల్లాలో తరచుగా ప్రమాదాలు జరిగే ప్రమాదకర ప్రాంతాలు, మూల మలుపులను 'బ్లైండ్ స్పాట్స్'గా గుర్తించి తక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు.



# త్యాగం , భక్తికి ప్రతీక " బక్రీద్"

**ఈద్ -ఉల్- ఆధా శుభాకాంక్షలు..**

**బిజెపి మైనార్టీ మోర్చా రాష్ట్ర నేత ఎండి ముజీబ్...**

**నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి**

మహమ్మదీయుల అతిపెద్ద పవిత్రమైన పండుగ బక్రీద్ అని, త్యాగం , భక్తికి ప్రతీకగా" బక్రీద్" నిలుస్తుందని , మైనార్టీలందరికీ ఈద్ -ఉల్- ఆధా శుభాకాంక్షలను బిజెపి మైనార్టీ మోర్చా రాష్ట్ర నేత ఎండి ముజీబ్ తెలిపారు. బక్రీద్ అచంచలమైన విశ్వాసానికి, త్యాగానికి గుర్తుగా ఈ పండుగను ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటారని ముజీబ్ తెలిపారు. ఈ పవిత్రమైన రోజున దేవుని పట్ల తమ విధేయతను చాటుకుంటూనే పేదలకు సహాయం చేయడం, దానధర్మాలు చేయడం ఈ పండుగలోనీ ముఖ్య ఉద్దేశం అని ఆయన తెలిపారు.



# ఉద్యోగ సాధనలో నిరుద్యోగ యువతకు ఎస్సీ స్టడీ సర్కిల్ వేదికగా నిలవాలి.





## హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

హనుమకొండ నిరుద్యోగ యువతకు ఉద్యోగ సాధనలో ఎస్సీ స్టడీ సర్కిల్ ఒక బలమైన వేదికగా నిలవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు.బుధవారం వడ్డేపల్లి సమీపంలో ఉన్న ఉమ్మడి వరంగల్ జిల్లా ఎస్సీ స్టడీ సర్కిల్‌ను జిల్లా కలెక్టర్ సందర్శించారు.ఎస్సీ స్టడీ సర్కిల్ ద్వారా ఉచిత శిక్షణ పొందుతున్న విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడారు. స్టడీ సర్కిల్ ద్వారా అందిస్తున్న శిక్షణ కార్యక్రమాలు, వివిధ ప్రభుత్వ ఉద్యోగాలను సాధించిన వివరాలను కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ ఇక్కడ చేరిన ప్రతి విద్యార్థి లక్ష్య సాధన దిశగా ఎస్సీ స్టడీ సర్కిల్ ద్వారా కృషి చేయాలని పేర్కొన్నారు. పేద నిరుద్యోగ యువతకు నాణ్యమైన, ఉన్నత ప్రమాణాలతో కూడిన ఉచిత శిక్షణ అందించి పోటీ పరీక్షల్లో విజేతలుగా తీర్చిదిద్దడం స్టడీ సర్కిల్ ప్రధాన లక్ష్యమని తెలిపారు.డిగ్రీ పూర్తిచేసి వివిధ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు స్టడీ సర్కిళ్లు అన్ని విధాలుగా ఉపయోగపడతాయని అన్నారు. నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ ఉద్యోగాలు సాధించే దిశగా ముందుకు సాగాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తులో ఉన్నత అధికారులుగా ఎదగగల అవకాశాన్ని జారవిడవకుండా క్రమశిక్షణతో శ్రమించాలని పిలుపునిచ్చారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్న యువత ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని, ఉచిత శిక్షణను పూర్తిగా వినియోగించుకొని తమ లక్ష్యాలను సాధించాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ హనుమకొండ జిల్లా అధికారి బి. నిర్మల , స్టడీ సర్కిల్ డైరెక్టర్ డాక్టర్ కె. జగన్మోహన్, వార్డెన్ కృష్ణ , కనకరాజు, బి. కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్య నిర్వహణలో నిర్లక్ష్యం సహించం.

## తడి--పొడి చెత్త వేర్వేరుగా సేకరణ తప్పనిసరి.

## ఊర చెరువు రిటైనింగ్ వాల్ పనులు వేగవంతంగా పూర్తి చేయాలి.

## హనుమకొండ జిల్లా కలెక్టర్, బల్దియా ఇన్‌చార్జి కమిషనర్ చాహాత్ బాజ్ పాయి ఆదేశం.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

హనుమకొండ జిల్లా కలెక్టర్, బల్దియా ఇన్‌చార్జి కమిషనర్ చాహాత్ బాజ్ పాయి బుధవారం నగరంలోని పలు ప్రాంతాల్లో ఆకస్మికంగా సందర్శించి అభివృద్ధి పనుల పురోగతి, పారిశుధ్య నిర్వహణ పనులను పరిశీలించి అధికారులకు పలు కీలక సూచనలు చేశారు.ముందుగా గోపాలపూర్ ఊర చెరువు వద్ద ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న రిటైనింగ్ వాల్ పనులను పరిశీలించారు. పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే ఊర చెరువు డీసిల్టేషన్ టెండర్లు పూర్తయిన నేపథ్యంలో వెంటనే పనులు ప్రారంభించి, వర్షాకాలం ప్రారంభానికి ముందే చెరువును పూర్తిస్థాయిలో శుభ్రపరచాలని సూచించారు.అదేవిధంగా 56వ డివిజన్‌లోని గోపాలపూర్ ఊర చెరువు సమీపంలో "వేస్ట్ టు ఆర్ట్" కార్యక్రమంలో భాగంగా చెత్త వేస్తున్న ప్రాంతాన్ని పరిశీలించారు. చెత్త లేకుండా పరిశుభ్రంగా, సుందరీకరణతో తీర్చిదిద్దిన ప్రాంతాలను పరిశీలించి నిర్వహణను మరింత మెరుగుపరచాలని సూచించారు.అనంతరం 53వ డివిజన్ ఆదర్శ నగర్‌లో విండో కంపోస్టింగ్ ప్రక్రియను పరిశీలించారు. బాలసముద్రంలో ఉన్న వెహికిల్ షెడ్,



సెకండరీ ట్రాన్స్‌ఫర్ స్టేషన్లను తనిఖీ చేశారు. డోర్ టు డోర్ చెత్త సేకరణలో తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించడం తగిన స్థాయిలో జరగడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి ఇంటి వద్ద తప్పనిసరిగా తడి--పొడి చెత్త వేర్వేరుగా సేకరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత జవాన్లు, ఇన్‌స్పెక్టర్లపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.బాలసముద్రంలోని వర్మీ కంపోస్టింగ్ యూనిట్, విండో కంపోస్ట్, బయో కంపోస్ట్ యూనిట్లను పరిశీలించిన కలెక్టర్, బయో కంపోస్ట్ యూనిట్లు 100 శాతం సామర్థ్యంతో పనిచేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. బయో మీథనైజేషన్ ప్లాంట్‌ను కూడా సమర్థవంతంగా వినియోగించుకోవాలని అధికారులకు సూచించారు.ఈ తనిఖీల్లో సీఎంఓహెచ్ డాక్టర్ రాజారెడ్డి,జిల్లా ఇరిగేషన్ అధికారి కిరణ్ కుమార్, డీఈ హర్ష వర్ధన్, సూపర్వైజర్ నరేందర్, ఎస్పై భాషా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# శాంతియుత వాతావరణంలో పండగలు జరుపుకోవాలి.






## సెంట్రల్ జోన్ డీసీపీ దార కవిత.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

శాంతియుత వాతావరణంలో పండుగలను ప్రజలు ఆనందంగా జరుపుకోవాలని సెంట్రల్ జోన్ డీసీపీ తెలిపారు. బక్రీద్ పండుగ సందర్భంగా బుధవారం వరంగల్ కమిషనరేట్ కార్యాలయంలో మతపెద్దలతో పీస్ కమిటీ మీటింగ్ ను నిర్వహించారు.ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రశాంతంగా పండగలను ప్రతి ఒక్కరూ జరుపుకోవాలని డీసీపీ ఆకాంక్షించారు.ప్రజలంతా పండుగలను మతసామరస్యంతో జరుపుకునే విధంగా ఆయా మతాల పెద్దలు ప్రజల్లో సమన్వయం ఏర్పడేలా చేయాలన్నారు.పండుగ ఏ మతానిది అయిన సామరస్యత చాలా మంచి సంబంధాలను పెంపొందిస్తుందన్నారు. బక్రీద్ పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా శాంతియుత వాతావరణంలో జరిగేలా మత పెద్దలు ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు.శాంతిభద్రతలకు భంగం కలిగించే అసాంఘిక శక్తులపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలని,ఎవరైనా గొడవలు సృష్టించేలా వ్యవహరిస్తే వెంటనే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ సమావేశంలో కాజీపేట, హన్మకొండ ఏసీపీలు ప్రశాంత్ రెడ్డి, నర్సింహారావు తో పాటు సెంట్రల్ జోన్ పరిధిలోని ఇన్స్పెక్టర్లు అన్ని మతాల పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న నల్ల బెల్లం పట్టి వేత..

నీలగిరి వార్త నేలకొండపల్లి మే 27....

నేలకొండపల్లి మండలం గుంటూరు నుంచి మహబూబాబాద్‌జిల్లాకు అక్రమంగా తరలిస్తున్న నల్ల బెల్లం, పటికను నేలకొండపల్లి ఎక్సయిజ్ శాఖ అధికారులు పట్టుకున్నారు. గత రాత్రి ముదిగొండ మండలం వల్లభి సమీపంలో విశ్వసనీయ సమాచారం మేరకు అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాటు సారా తయారీదారులకు సరఫరా చేసేందుకు కారులో అక్రమంగా తరలిస్తున్న 500 కేజీల నల్ల బెల్లం, 50 కేజీల పటికను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనలో ఒక కారు, రెండు సెల్ఫోన్లతో పాటు మహబూబాబాద్ జిల్లాకు చెందిన కర్లపాటి స్వామి, షేక్ యాకుబ్ పాషా అనే ఇద్దరిని అదుపులోకి తీసుకున్నట్లు ఎక్సయిజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సుంకరి రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అక్రమ నాటు సారా తయారీ, ముడి పదార్థాల సరఫరా, రవాణాపై ప్రత్యేక నిఘా కొనసాగుతుందని చెప్పారు. ఇలాంటి అక్రమ కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ దాడుల్లో ఎక్సయిజ్ ఎస్సై టి. లతతో పాటు సిబ్బంది పాల్గొన్నారు



# రోగుల ఇబ్బందులు దూరం.

## పోలీసుల చర్యపై వరంగల్ ప్రజల హర్షం.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

వరంగల్ నగరంలోని అత్యంత రద్దీగా ఉండే వరంగల్ హెడ్ పోస్ట్ ఆఫీస్ ప్రాంతం సికెఎం () ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లే ప్రధాన రహదారిలో ఎట్టకేలకు ట్రాఫిక్ కష్టాలు తీరాయి. గత కొంతకాలంగా సికెఎం హాస్పిటల్ దారిలో చిరు వ్యాపారులు, పూల దుకాణాల నిర్వాహకులు రోడ్డును ఆక్రమించి శాశ్వత, తాత్కాలిక దుకాణాలను ఏర్పాటు చేసుకున్నారు. దీనివల్ల ఆసుపత్రికి వచ్చే అత్యవసర అంబులెన్సులు, రోగులు సాధారణ ప్రజలు తీవ్ర నరకయాతన అనుభవించేవారు. తాజాగా పోలీసులు రంగంలోకి దిగి ఈ ఆక్రమణలను పూర్తిగా తొలగించారు.?అడుగడుగునా ఇబ్బందులు.. అంబులెన్సుల నిలిపివేత ?సికేఎం హాస్పిటల్ అనేది వరంగల్ చుట్టుపక్కల గ్రామాల పేద ప్రజలకు నమ్మకమైన వైద్య కేంద్రం. నిత్యం వందలాది మంది రోగులు, గర్భిణీ స్త్రీలు ఇక్కడికి వస్తుంటారు. అయితే, హాస్పిటల్ ప్రవేశ ద్వారం వద్దే పూల దుకాణాలు, ఇతర బండ్లను ఇష్టానుసారంగా ఏర్పాటు చేయడం వల్ల రోడ్డు సగ భాగం ఆక్రమణకు గురైంది.




# వి హబ్ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను అధికారులతో కలిసి పరిశీలించిన.

## పరకాల ఎమ్మెల్యే శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

బుధవారం దామర మండలం ల్యాదేల్ల గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న వి హబ్ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను అధికారులతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవుల ప్రకాశ్ రెడ్డి పరిశీలించారు అనంతరం పరిసర ప్రాంతాలను అధికారులతో కలిసి పరిశీలించారు. అలాగే పరకాల ఇందిరా మహిళా సమాఖ్య బిల్డింగ్ కు స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలు అభివృద్ధి సాధించేందుకే స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని మహిళలు అభివృద్ధికి ముందుకు సాగాలి అన్నారు.మహిళా సాధికారితే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



# క్రీడా బహుమతుల ప్రదానోత్సవం కి మంత్రి వాకిటి శ్రీహరి కి ఆహ్వానం..

మియాపూర్ నీలగిరి వార్త ..

మియాపూర్ డివిజన్ జనరల్ సెక్రటరీ యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, చైర్మన్ యలమంచి ఉదయ్ కిరణ్ , సి వో ఈ సి వ్యవస్థాపకులు మానస్ ముత్తవరపు లు బుధ వారం తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పరిశ్రమ అభివృద్ధి, మత్స్యశాఖ, క్రీడలు, యువజన సేవల శాఖ మంత్రివర్యులు వాకిటి శ్రీహరి ని మర్యాదపూర్వకంగా కలిసి, మియాపూర్ లో నిర్వహించే ఈ పి ఎల్ సీజన్--3 బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమానికి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో వంశీ, రమేష్, చారి, సాయి తదితరులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలి.

## నాణ్యతతో పాటు సమర్థవంతమైన అమలుపై ప్రత్యేక దృష్టి పెట్టాలి.

## జీడబ్ల్యూఎంసీ ప్రత్యేక అధికారి, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

జీడబ్ల్యూఎంసీ ప్రత్యేక అధికారి, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి బుధవారం ఐడీఓసీ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఇంజనీరింగ్ అధికారులతో సమావేశం నిర్వహించి వివిధ పథకాల కిందసివిల్, ఎలక్ట్రికల్, స్వచ్ఛ భారత్ మిషన్ తదితర విభాగాలకు సంబంధించిన కొనసాగుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్షించారు.ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి మాట్లాడుతూ చేపట్టిన అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో పాటు నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.పనుల అమలులో ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా సమర్థవంతంగా నిర్వహిస్తూ ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అభివృద్ధి పనుల పురోగతిపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో ఈఈలు సంతోష్ బాబు, మాధవి లత, మహేందర్, డీఈలు సతీష్, కార్తీక్, రాజ్‌కుమార్, రవికిరణ్, రంగారావు తదితరులు పాల్గొన్నారు.



# సమర్ధవంతంగా విధులు నిర్వహించాలి.

వరంగల్ పోలీస్ కమిషనర్.

అప్పగించిన పనులను అధికారులు సమర్థవంతంగా నిర్వర్తించాలని సీపీ స్పష్టం చేశారు. సీసీఎస్, టాస్క్‌ఫోర్స్ విభాగాల్లో నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఇన్‌స్పెక్టర్లు దేవేందర్, హరికృష్ణ సీపీని మర్యాదపూర్వకంగా కలిసి మొక్కలు అందజేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ పోలీస్ శాఖ కీర్తిప్రతిష్టలు అధికారుల పనితీరుపైనే ఆధారపడి ఉంటాయన్నారు. విధి నిర్వహణలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన సూచించారు.





# శ్రీ రంగనాథ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన.

## ధర్మకర్తల మండలి సభ్యులు, భక్తులు.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

వైశాఖ శుద్ధ ఏకాదశి హస్తా నక్షత్రములో బ్రహ్మ ముహూర్తము నందు, వరుణ దేవుని అమృతాక్షింతలతో, శ్రీ రంగనాథ స్వామి వారికి పంచామృతములతో అభిషేకము, ప్రత్యేక పూజలు ప్రధాన అర్చకులు ఆరుట్ల కృష్ణమాచార్యులు ప్రాతకాలమందు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ గోషికొండ శకుంతల సుధాకర్, ధర్మకర్తలు నీలం అరుణ శ్రీనివాస్, పల్లకొండ రాజమణి రమేష్, మేడుకుర్తి లోకేష్ రేణుక, పిట్టల కోటీశ్వర్, మాజీ వీ.=.ా. కుసుమ సత్యనారాయణ దంపతులు, కట్కూరి సత్యనారాయణ రెడ్డి దంపతులు, దేవాలయ మాజీ కో కన్వీనర్, ఆకేన వెంకటేశ్వర్లు, తలకోటి రమేష్ శ్రీరాముల పుష్పలీల, ఓని రజిత, సీత, గుమలాపురం ఉప్పలయ్య, దూడం రాజు, శ్రావణకుమార్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# 40వ డివిజన్లో వీధిలైట్ల మరమ్మతులు పనులను పర్యవేక్షించిన.

## 40వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు మిర్జా అత్తర్

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

40 డివిజన్లోని పలు ప్రాంతాలలో కొంతకాలంగా పనిచేయునటువంటి వీధిలైట్లకు సంబంధించి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మీర్జా అత్తర్ దృష్టికి రావడం జరిగింది ముఖ్యంగా మూడో బ్లాక్ నందు ఉరుసుగుట్ట ఎదురుగా మైసమ్మ టెంపుల్ దగ్గర గల వీధిలైటు గత రెండు సంవత్సరముల నుండి వెలగడం లేదు సమాచారాన్ని సంబంధిత అధికారులకు తెలియజేసి ఇంకా పలు కాలనీలలో ఈరోజు లైట్లు అమర్చడం జరిగింది కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు అత్తర్ మాట్లాడుతూ డివిజన్లోని టిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ చేసే అభివృద్ధి పనులను ఓర్వలేకపోతున్నారని ప్రతిరోజు ఐదు నుండి పది సార్లు విద్యుత్ కొరత ఏర్పడుతుందని దుష్ప్రచారం చేస్తున్నారని అలా అయితే డివిజన్ నడిబొడ్డున ప్రజల సమక్షంలో నిరూపించాలని రాబోవు కాలంలో కాంగ్రెస్ పార్టీ డివిజన్లో మరింత బలోపేతం చెందుతుందని గత పది ఏళ్ల కాలంలో లేనిఅభివృద్ధి ఈ రెండేళ్లలో డివిజన్లోని డివిజన్లలోని పేద ప్రజలకు కొత్త రేషన్ కార్డులు,పెన్షన్లు,రోడ్లు వంటి అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు అన్ని గమనిస్తూనే ఉన్నారని త్వరలోనే టీఆర్ఎస్ పార్టీకి బుద్ధి చెప్పే విధంగా పనిచేస్తానని కార్యక్రమంలో అన్నారు వారితో పాటు పార్టీ సీనియర్ నాయకులు తేలు సంపత్ మరియు దయ్యాల కృష్ణ, వంగరి సురేష్ ఉన్నారు



# విశిష్ట సేవల్లో ముందున్న శ్రీ అను సేవా ట్రస్ట్..

శేరిలింగంపల్లి నీలగిరి వార్త :

శేరిలింగంపల్లి నియోజకవర్గం లో శ్రీ అను సేవ ట్రస్ట్ హఫీజ్పేట్ వారి సౌజన్యంతో ఎండాకాలన్ని దృష్టిలో ఉంచుకొని పలు కాలనీలలో చలివేంద్రాలను ఏర్పాటు చేశారు. మియాపూర్ చెరువు దగ్గర ప్రతి మంగళవారం, శుక్రవారం రాగిజావ ఇవ్వడం జరుగుతుందని, ప్రతి రోజు ఏదో ఒక కాలనీలో దోమల తీవ్రతను గుర్తించి దోమల నివారణకు మస్కిటో స్ప్రే చేయడం జరుగుతుంది అని ట్రస్ట్ ఫౌండర్స్ నవీన్ కుమార్, అనుపమ లు తెలిపారు. ఎండలు 40 డిగ్రీలు దాటడంతో వాహనదారులు ఎంత ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో శ్రీ అను ట్రస్టు ద్వారా ఆల్విన్ చౌరస్తాలో 2000 వాటర్ బాటిల్స్ వాహనదారులకు, ట్రాఫిక్ పోలీసులకు దాహం తీర్చడం జరిగిందని, ట్రస్టు ద్వారా విద్య, వైద్యం విషయంలో కూడా ప్రాముఖ్యత చూపుతున్నందున శ్రీ అను సేవా ట్రస్టుకు అశేషమైన ప్రజల స్పందన వస్తుందని తెలిపారు. ప్రజల అవసరాలకి ప్రభుత్వం వచ్చి ఏదో చేస్తుంది అని చూడకుండా ఇంకా పలు కార్యక్రమాలు చేపడతామని ప్రజలకు మంచి చేయడంలో శ్రీ అను సేవా ట్రస్ట్ ముందు ఉంటుందని ట్రస్టు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు రామయ్య, జనప్రియ శివ, కృష్ణ, రామకృష్ణ, హరికృష్ణ, కరుణాకర్, శివ, పద్మజ, గీతా, రిజ్వాన తదితరులు పాల్గొన్నారు.




# అనూష మహేష్ యాదవ్ ను కలిసిన డబుల్ బెడ్‌రూమ్ కాలనీ నూతన కమిటీ సభ్యులు

హఫీజ్ పేట్ నీలగిరి వార్త ..

హఫీజ్‌పేట్ డబుల్ బెడ్‌రూమ్ కాలనీ నూతన కమిటీ సభ్యులు మే 27న హఫీజ్‌పేట్లోని వారి నివాసంలో బీజేపీ కంటెస్టెడ్ కార్పొరేటర్ బోయిని అనూష మహేష్ యాదవ్ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా కాలనీలో నెలకొన్న పలు సమస్యలు, మౌలిక వసతుల అభివృద్ధి, పారిశుధ్యం, తాగునీరు, కాంపౌండ్ వాల్ నిర్మాణం, ప్రజలకు అవసరమైన ఇతర సౌకర్యాలపై చర్చించారు. కాలనీ అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవాలని కమిటీ సభ్యులు కోరగా, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ తనవంతు సహకారం అందిస్తానని మహేష్ యాదవ్ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నూతన కమిటీ అధ్యక్షుడు మహేందర్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, సలహాదారు వంశీ, ఉపాధ్యక్షురాలు చంద్రకళ, జాయింట్ సెక్రటరీ బి.రాజు, ఖజాంచి ఆనంద్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ దేవరాజ్‌తో పాటు కమ్యూనిటీ సభ్యులు శ్రీదేవి, ప్రమీల, లావణ్య, అనిల్, వెంకటేష్, కృష్ణ నాయక్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.కాలనీ ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం కమిటీ సభ్యులంతా సమిష్టిగా పనిచేయాలని ఈ సమావేశంలో నిర్ణయించారు.



# కాలనీల భద్రత కోసం వీధి దీపాల ఏర్పాటు..

## - ప్రత్యేక చొరవ తీసుకున్న ఆంజనేయులు సాగర్

శేరిలింగంపల్లి నీలగిరి వార్త:

శేరిలింగంపల్లి నియోజకవర్గంలో గల అంజయ్య నగర్ డివిజన్ పరిధిలోని అంజయ్య నగర్ మరియు సిద్ధిక్ నగర్ కాలనీలలో డివిజన్ నాయకుడు ఆంజనేయులు సాగర్ దాదాపు అన్ని ప్రాంతాల్లో వీధి దీపాలను స్వయంగా దగ్గరుండి ఏర్పాటు చేయించారు.

ఈ వీధి దీపాల ఏర్పాటు వల్ల రాత్రి సమయంలో ప్రజలు, ముఖ్యంగా మహిళలు, ఎలాంటి భయాందోళనలు లేకుండా సురక్షితంగా సంచరించే అవకాశం కలుగుతోందన్నారు. చీకటి కారణంగా చోటుచేసుకునే అసౌకర్యాలు, ప్రమాదాలు మరియు అవాంఛనీయ ఘటనలను నివారించడమే ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశ్యమని ఆయన పేర్కొన్నారు.

అంజయ్య నగర్ డివిజన్‌లో కొన్ని ప్రాంతాల్లో వెలుగుల కొరత కారణంగా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని గుర్తించి, ముందస్తు జాగ్రత్త చర్యగా ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వీధి దీపాలను ఏర్పాటు చేసినట్లు ఆయన వెల్లడించారు. కాలనీల్లో భద్రతా వాతావరణం ఏర్పడటంతో పాటు ప్రజలకు సౌకర్యవంతమైన పరిస్థితులు కల్పించడమే తమ లక్ష్యమని తెలిపారు



# తెలంగాణ రాష్ట్ర డిజిపి సి.వి ఆనంద్ ఐ.పీ.ఎస్ ని కలిసిన జర్నలిస్టులు..

శేరిలింగంపల్లి నీలగిరి వార్త..

తెలంగాణ రాష్ట్ర డిజిపి ఆఫీసులో సి.వి ఆనంద్ ఐ.పీ.ఎస్ ని కలిసిన జర్నలిస్టులు, ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్రంలో జరిగ ఎటువంటి వివిధ రకాల లా అండ్ ఆర్డర్ సమస్యలపై వారు చర్చించడం జరిగింది , అలాగే కొంతమంది మావోయిస్టులు లొంగిపోయిన ప్రెస్ మీట్ లో వీరు పాల్గొనడం జరిగింది, రాష్ట్రంలో జరిగేటువంటి దాడుల గురించి ముఖ్యంగా జర్నలిస్టులపై కొంతమంది పోలీసులపై, కొంతమంది న్యాయవాదులపై వారి వివరించడంతో రాష్ట్ర డిజిపి వారికి సానుకూలంగా స్పందించారు. సమాజంలో ఎవరైనా చట్టాన్ని ఉల్లంఘించినట్లయితే కఠిన చర్యలు ఉంటాయని వారు తెలిపారు, ముఖ్యంగా మహిళలపై జరిగే అఘాయిత్యాలపై ప్రభుత్వం దృష్టి పెట్టిందని రాష్ట్ర డిజిపి అన్నారు. ఇట్టి సమావేశంలో సీనియర్ జర్నలిస్టు క్రాంతి కుమార్ మరియు దుర్గ భవాని జర్నలిస్ట్ రాష్ట్ర డిజిపి తో పలు అంశాలు చర్చించడం జరిగింది.




# మనకు శాసించడం తప్ప ఆశించడం కాని పని - మునీర్

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి అనిల్ భగత్ :**

సీనియర్ జర్నలిస్ట్, తెలంగాణ ఉద్యమకారులు, కార్మికుల హక్కుల దిక్సూచి మునీర్ అన్న యదిలో కొనసాగింపు కథనం. ఎక్కడో కేరళ రాష్ట్రంలో పుట్టి ఉన్నత చదువులు చదివి, జార్ఖండ్ లోని ధన్‌బాద్ బొగ్గు గనుల్లో అధికారిగా కొలువు నిర్వహించే అబ్రహాం సార్ అక్కడి కార్మికుల కష్టాలను కడతేర్చటం కోసం సొంత యాజమాన్యంతో పోరాటం చేశారు. ఆ పోరాటంలో చివరికి తన ఉద్యోగానికి రాజీనామా చేసి కార్మికులకు అండగా నిలిచారు. ఈ ఘటనలతో బెల్లంపల్లిలో ఉండే అబ్రహాం అక్క బావ భయపడటం, వారి ఒత్తిడితో తప్పనిసరి పరిస్థితిలో ధన్ బాద్ విడిచి అబ్రహాం మందమర్రికి వచ్చారు. అలా వచ్చిన అబ్రహాం మందమర్రి సిపిఐ కార్యాలయంలో టైపిస్ట్ గా చేరడం అప్పటికే సిపిఐ యువజన విభాగంలో మహిళ సమస్యలు, కార్మికుల సమస్యలు, కనీస సదుపాయాలు కోసం మునీర్ అధ్వర్యంలో ఉవ్వెత్తున ఎగిసిపడిన ఉద్యమాలు, పోరాటాలు కోల్ బెల్ట్ లో ఎన్నో మార్పులకు నాంది పలికాయి. అలా అబ్రహాం మునీర్ ఇరువురు కలిసి మందమర్రి, బెల్లంపల్లి, సోమగూడెం, రామక్రిష్ణ పూర్, శ్రీరాంపూర్ వరకు ఒకే సైకిల్ పై తిరుగుతు సంఘటిత అసంఘటిత కార్మికుల సమస్యలకు పరిష్కారం కోసం పోరాటం చేశారు, కార్మికుల పై జులుం చేసే అధికారులను ప్రశ్నలతో నీళ్ళు తాగించేవారు. ఎండ, వాన, మంచులను లెక్క చేయకుండా నిరంతరం కార్మికుల కోసం పోరు చేస్తున్న మునీర్ అబ్రహాంల కోసం కార్మికులు చెందలు వేసుకొని మోటార్ సైకిల్ కొనుగోలు చేశారు అంటే అర్థం చేసుకోవచ్చు ఆ మహనీయులు కార్మికులకు ఎంతటి ఆత్మీయులో. మహిళలకు ఉద్యోగం, వారసులకు ఉద్యోగాలు కల్పించిన మహానేతను రామన్ కాలనీలోని తన ఇంట్లో 4.11.1984 ఆదివారం నాడు భూస్వామి గుండాలు, కిరాయి హంతకులు అతికిరాతకంగా హత్యచేశారు. అబ్రహాం హత్య తర్వాత జైలు నుంచి పెరోల్ పై వచ్చారు మునీర్. అబ్రహాం హత్య జీర్ణించుకోలేని మునీర్ నేతృత్వంలో యువకులు, విద్యార్థులు, మేధావులు, కార్మికులు రోడ్ల పైకి వచ్చి పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు. అబ్రహాం సార్ మృతికి కోల్ బెల్ట్ వ్యాప్తంగా అనేక ప్రాంతాలలో వేలాది మంది నిరసన ప్రదర్శనలు చేశారు.

మునీర్ జైలులో ఉన్న సమయంలో అబ్రహాం హత్య జరిగింది. ప్రజల కోసం ఫ్యూడల్ వ్యవస్థ పై పోరాటం చేసినందుకు జరిగిన అబ్రహాం హత్యతో ఆనాటి కార్మిక నాయకులు కుమారస్వామిని వ్యతిరేకించారు మునీర్. సిపిఐ పార్టీకి, ఏ.ఐ.టి.యు.సి యూనియన్ కార్యక్రమాలకు దూరంగా ఉంటూ రావడం, తదనంతరం మునీర్ వెంటే యువకులు, కార్మికులు, మహిళలు ఉంటూ సి.పి.ఎం, సి,ఐ,టి,యులో పనిచేస్తూ యూనియన్ కార్యక్రమంలో పాల్గొనడం నేను అబ్బాస్ అందరం క్రియాశీలకంగా పనిచేస్తూ కోల్ బెల్ట్ లోని అన్ని యూనియన్ల కంటే అధికంగా సభ్యత్వం నమోదు చేయించి సి.పి.ఎం రాష్ట్ర నాయకుల ద్వారా సి.ఐ.టి.యు జిల్లా మహాసభను నిరహించి సిపిఎం పార్టీని సి.ఐ.టి.యు యూనియన్ ని ముందు వరుసలో నిలిపిన మునీర్ సహచరులుగా మాకు అనేక భాధ్యతలు అప్పగించినారు. వీటిని జీర్ణించుకోలేని కొందరు దుష్ట శక్తుల కారణంగా ఆ పార్టీని, ఆ యునియన్ ని విడిచి ఏ రాజకీయ పార్టీలతో కానీ యూనియన్ లతో కాని సంబంధాలు లేకుండా మునీర్ అనుచరులుగా ఉండడం జరిగింది. కొద్ది రోజుల్లో అయన పత్రిక రంగాన్ని ఎంచుకొని ఈనాడు దిన పత్రికలో స్టింగర్ గా పనిచేస్తూ, కార్మికుల సమస్యలతో పాటు, లాకప్ మరణాలు, అపహరణలు, ఇలా అనేక సమస్యలను అక్షర రూపంలో ప్రజల ముందు పెట్టారు. హైదరాబాద్ కు వార్త చేరవేయడం కోసం మందమర్రి మార్కెట్ కు రాత్రి బస్సు వచ్చే వరకు వేచి ఉండి మునీర్ వార్త పంపించేవారు. మేము మాత్రమే కాదు మునీర్ సహచరులు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుండి కోల్ బెల్ట్ వ్యాప్తంగా ఉండే వాళ్ళు. మునీర్ స్వచ్ఛంద సంఘాన్ని ఏర్పాటు చేసి మాద్వారా ప్రజలకు సేవ చేయడం జరిగింది. అటు వైపు పత్రిక రంగంలో ఉంటూ ఇటు వైపు స్వచ్ఛంద సంఘం ద్వారా సేవ కార్యక్రమాలతో ముందుకు వెళ్తుంటే ఓర్వలేక కొందరు మునీర్ అనుచరుడైన నా పై బురద జల్లి, విప్లవ పార్టీలతో సంబంధం ఉందని పోలీస్ స్టేషన్ లో పెట్టించి ఇబ్బంది పెడుదామనుకున్న వాళ్లకి చెంప చెల్లు మనిపించే విధంగా మునీర్ నన్ను విడిపించడం మునీర్ లో ఉన్న గొప్పతనం. పత్రిక రంగంలో మునీర్ అనేక విషయాలను రహస్య సమాచారం నిర్మొహమాటంగ నిజాలను నిగ్గు తెలిస్తే అప్పటి నాయకులు మునీర్ అంటే నక్సలైట్ రామాకాంత్ అన్నారు. అనుచరులుగా నేను, కుటుంబ సభ్యులుగా అక్క వార్తల విషయంలో కొంత వెసులు బాటు అవ్వమని ఏంత చెప్పున వినకుండా



ఎవరికీ భయపడకుండా వార్తలు సెకరించి ఉన్నది ఉన్నట్లు వార్తలు వ్రాసేవారు. అలాంటి సందర్భంగా ఆయనకు విప్లవ సంఘాలతో సంబంధం ఉందని పోలీస్ వ్యవస్థ మునీర్ ను అపహరణ చేసిన సమయంలో కుటుంబ సభ్యులు, మేము మొత్తంగా మందమర్రి ప్రజలంతా బాధపడుతూ అన్నను వెంటనే విడుదల చేయాలని రోడ్ల పైకి రావడం, ప్రజాప్రతినిధులకు తెలియజేయడం జరిగింది. మునీర్ కుటుంబం పై ప్రేమతో అప్పటి అధికారులు విడిచి పెట్టక తప్పలేదు. ఏది ఏమైనా మునీర్ శైలిలో మునీర్ దారిలో మునీర్ వార్తలు వ్రాసేవారు. నాకు సింగరేణిలో అవినీతి గురించి తెలిసిన విషయం చెప్పిన వెంటనే వార్త వ్రాసేవారు, సింగరేణి విజిలెన్స్ అధికారులు నన్ను ప్రశ్నించే వారు, నీకు మునీర్ ఎలా తెలుసు అని అడిగేవారు. ఇలా ఎన్నో మునీర్ ద్వారా మంచి చెడులు మాట్లాడుకోవడం, మలిదశ తెలంగాణ ఉద్యమంలో తను తనవంతుగా బొగ్గు ఉద్యమానికి ఊపిరిగా ఉండి ఉద్యమంలో అందర్నీ భాగస్వామ్యం చేపించి ఉద్యమం వైపు నడిచే విధంగా చేశారు. ఇంకా వార్తలు వ్రాస్తూ కోల్ బెల్ట్ లో జోష్ ని నింపి తెలంగాణా ఉద్యమానికే ఊపు తెచ్చిన మహనీయులు మునీర్. సింగరేణి జేఏసీ చైర్మన్ గా బాధ్యతలు నిర్వహించి తెలంగాణ ఉద్యమంలో ఎంతో శ్రమించిన మహా నాయకులు మునీర్. తెలంగాణ స్వరాష్ట్రం సాధించిన తరువాత ఎంతో అభివృద్ధి జరుగాలని ఆకాంక్షించారు మునీర్, అన్నకు ఎదురైన చేదు అనుభవం సంగతి మాట్లాడుకునే సందర్భంగా నాకు చాలా విషయాలు చెప్పేవారు. అప్పుడు ఉన్న ప్రభుత్వంలో మీరు తప్పకుండా భాగస్వాములు కావాలని, మీరు భాధ్యతలు ఆది నాయకత్వన్ని అడగాలని నేను ఎన్ని సార్లు చెప్పిన అన్న ఓకె పదం చెప్పేవారు, మనకు శాశించడం తప్ప ఆశించడం కాని పని అనేవారు. అయన అనారోగ్యం గురించి తెలిసిన మరుక్షణం నేను మా కుటుంబ సభ్యులు చాలా భాధ పడ్డం. మా అమ్మ, నాన్న లతో పాటు మా కుటుంబం మొత్తం వారికి తెలుసు. వారి మరణ వార్త విని చాలా దుఃఖనికి లోనైన వాళ్ళుగా మిగిలాం. వారి కుటుంబం గురించి చెప్పాలంటే చాలా పెద్ద కుటుంబం. తల్లి తండ్రితో పాటు తమ్ముళ్లు, అక్కా చెల్లెల్లు, కుమారుడు, భావలు, కూతుళ్లు, అల్లుళ్ళు, మనుమలు, మనుమరాళ్లు ముఖ్యంగా మునీర్ అన్న ధర్మపత్ని మా అక్క రిజ్వానా, కలక్క గురించి ఎంత చెప్పిన తక్కువే, అక్క పడ్డ కష్టాలు ఎన్నో ఉన్నాయి. మేము అన్నతో సాగిన ప్రయాణంలో అక్క అంతే భాగస్వామి. పిల్లలను ఉన్నత స్థానంలో నిలబెట్టడంలో ఇరువురు ఎంతో కృషి చేసినారు. మునీర్ అన్న కుటుంబ సభ్యులకు ధన్యవాదములు మునీర్ అన్న యాదిలో లెక్కల విజయ్ అంటూ ముగించారు..

# విధులకు ఆటంకం కలిగించాడంటూ విలేకరిపై కేసు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

పట్టణ సర్కిల్ ఇన్సెక్టర్ వీరప్రసాద్.

వేములవాడ శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో విధులు నిర్వహిస్తున్న ఓ మహిళా ఉద్యోగిని విధులకు ఆటంకం కలిగించడంతో పాటు దుర్భాషలాడినట్లు వచ్చిన ఫిర్యాదు మేరకు వేములవాడకు చెందిన ఎలక్ట్రానిక్ మీడియా విలేకరి బుడంగారి మహేష్‌పై కేసు నమోదు చేసినట్లు వేములవాడ పట్టణ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వీరప్రసాద్ తెలిపారు. ఆలయ ఉద్యోగుల సంఘం నాయకులు, మహిళా ఉద్యోగి కలిసి ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు సీఐ పేర్కొన్నారు.



# ఎనోలి, కోసరా గ్రామాల్లో ఉపాధి పనుల పరిశీలన

కూలీలకు మజ్జిగ, బిస్కెట్లు పంపిణీ చేసిన కాంగ్రెస్ ఇంచార్జి శ్యామ్ నాయక్

**నీలగిరి వార్త వాంకిడి 27 మే 2026**

ఆసిఫాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి అజ్మీరా శ్యామ్ నాయక్ బుధవారం వాంకిడి గ్రామ పంచాయతీ పరిధిలోని ఎనోలి, బాంబరా గ్రామ పంచాయతీ కోసరా గ్రామాల్లో పర్యటించారు. వాంకిడి ఉప సర్పంచ్ దీపక్ ముండే, బాంబరా సర్పంచ్ కృష్ణ, పార్టీ నాయకులతో కలిసి ఉపాధి హామీ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కూలీలకు అందుతున్న తాగునీరు, నీడ సదుపాయాలపై ఫీల్డ్ అసిస్టెంట్‌ను అడిగి తెలుసుకున్నారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున కూలీలు జాగ్రత్తలు వహించాలని సూచిస్తూ వారికి మజ్జిగ, బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్యామ్ నాయక్ మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లలను ఉన్నత చదువులు చదివించాలని, చదువే జీవితానికి ఆధారమని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం విద్యకు పెద్దపీట వేస్తూ ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ స్కూళ్లు, ఉదయం అల్పాహారం వంటి పథకాలు అమలు చేస్తోందని గుర్తుచేశారు. జూన్ 1వ తేదీన కాగజ్‌నగర్ ఎక్స్ రోడ్డు వద్ద నిర్వహించే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభకు నియోజకవర్గ ప్రజలు, కూలీలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బాంబరా ఉప సర్పంచ్ సంతోష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎం.డీ.నిజాం, సుధాకర్, జైరామ్, నాందేవ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే మా ప్రభుత్వ ధ్యేయం...

పొగ లేని పొలం... రోగం లేని గ్రామం ...

పొలం లో గడ్డి తగలబెట్టొద్దు..

. గాలిని కలుషితం చేయొద్దు....

రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మకాన్ సింగ్

**కమాన్ పూర్ ( పాలకుర్తి)నీలగిరి వార్త మే 27.**

రైతులు పంట పొలాల్లో గడ్డి తగలబెట్టకూడదని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని రామగుండం ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్ ఠాకూర్ అన్నారు. పాలకుర్తి మండలం లో బుధవారం రైతులకు జీలుగ ,జనుము మొదలగు పచ్చి రొట్టె విత్తనాలు అందుబాటు లో ఉంచారు.. మన రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో 50% సబ్సిడీ తో రైతులకు ఈ పచ్చి రొట్టె విత్తనాలు జీలుగ మరియు జనుము విత్తనాలు ప్రతి సంవత్సరం వానాకాలం కు ముందు పంపిణీ చేస్తుంది అని పేర్కొన్నారు. అందులో భాగంగా బుధవారం రామ గుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మకాన్ సింగ్ చేతుల మీదుగా కొన్ని విత్తన సంచులు పంపిణీ చేసి అనంతరం వారు మాట్లాడుతూ.... రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుంద న్నారు, గత ప్రభుత్వం రైతుబంధు నెపంతో రైతులకు ఇచ్చే అన్ని సబ్సిడీలను ఎగ్గొట్టిందని తెలిపారు,మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దుకుంటూ, రైతులకు రుణమాఫీ చేయడం తో పాటు వ్యవసాయ పనిముట్ల పై సబ్సిడీ, సబ్సిడీ పై విత్తనాల పెద్ద ఎత్తున పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం కొయ్య కాలు కాలబెట్టడం వల్ల జరుగు అనర్ధాలు గురించి పోస్టర్ ఆవిష్కరించి మరియు మన రైతులు ఎట్టి పరిస్థితుల్లో కొయ్యలకు నిప్పు పెట్టొద్దని ఈ సందర్భంగా తెలియజేశారు.



**వ్యవసాయ అధికారి బండి కుమార్ మాట్లాడుతూ...**

వరి సాగుకు ముందు జనుము, జీలుగ విత్తనాలు సాగు చేసి భూమిలో కలియ దున్నితే భూసారం పెరగడంతో పాటు పంట దిగుబడి ఎక్కువగా వచ్చే అవ కాశం ఉందని తెలిపారు. ఈ కార్య క్రమం లో రామగుండం ఏఎంసీ చైర్మన్ , కన్నాల సింగిల్ విండో చైర్మన్ ,ఏవో , ఎంపీడీవో , ఎస్ హెచ్ ఓ, వివిధ గ్రామాల సర్పంచులు, ముఖ్య నాయ



# గోపాలరావుపేట తిరుమలాపూర్ గ్రామాలలో ఘనంగా ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవం:

**రామడుగు:నీలగిరి వార్త :**

పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు గో టు విలేజ్ కార్యక్రమంలో భాగంగా రామడుగు మండలం గోపాలరావుపేట తిరుమలాపూర్ గ్రామాలలో ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ పిల్లలను చదివించాలని చదువంది.కావున అందరూ గమనించి మన పిల్లల భవిష్యత్తు కోరాలని చదువును ఎంకరేజ్ చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రామడుగు మండల ఇన్చార్జి తడగొండ శంకర్ గోపాలరావుపేట నాయకులు రేణికుంట అశోక్ గ్రామ శాఖ అధ్యక్షులు లింగంపల్లి రవి కనకం మల్లేశం కత్తెరపాక సతీష్ సిపెల్లి మధు రేణిగుంట ప్రశాంత్ దాసరి శ్రీను తిరుమలాపూర్ నాయకులు తడగొండ రాజు కరుణాకర్ రాకేష్ అరుణ్ కుమార్ రఘు అనిల్ కోట్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# మోదీ ప్రభుత్వ 12 ఏళ్ల పాలన దేశ అభివృద్ధికి దోహదం..!

బీజేపీ నాయకులు మల్లారపు అరుణ్ కుమార్

**కమాన్ పూంనీలగిరి వార్త : మే 27**

ప్రధానమంత్రి నరేంద్ర మోడి నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం 12 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బీజేపీ సీనియర్ నాయకుడు మల్లారపు అరుణ్ కుమార్ స్పందించారు. మోదీ పాలనలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని ఆయన తెలిపారు. పేదల సంక్షేమం, రైతుల అభివృద్ధి, మహిళా సాధికారత, మౌలిక వసతుల నిర్మాణం, డిజిటల్ ఇండియా వంటి కార్యక్రమాలు ప్రజలకు ఎంతో మేలు చేశాయని పేర్కొన్నారు. అంతర్జాతీయ వేదికలపై భారత్‌కు ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చిన నాయకుడు మోదీయేనని ఆయన కొనియాడారు. దేశాన్ని వికసిత భారత్ దిశగా తీసుకెళ్తున్న ప్రభుత్వానికి ప్రజలు మద్దతుగా నిలుస్తున్నారని అరుణ్ కుమార్ అన్నారు.